


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక


ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 98 | శనివారం 10 - 5 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 98 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 10 SATURDAY MAY 2025 | PAGES : 8 | Rs :2-00

## దేశాన్ని రక్షించే శక్తి మోదీ..

## దేశం యుద్ధ వాతావరణాన్ని ఎదుర్కొంటోంది: చంద్రబాబు



అమరావతి: ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వమే దేశానికి శ్రీరామ రక్ష అని చంద్రబాబు అన్నారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలోని చాయా పురం లో నేడు ఓ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం ఒకరకమైన యుద్ధ వాతావరణాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. ఉగ్రవాదుల దాడులతో దేశ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గామ్‌లో అమాయకులైన మన వారిని ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. భారతదేశం ఎల్లప్పుడూ ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ప్రపంచంలో ఎక్కడా హింసకు తావులేదని ప్రధాని పదేపదే స్పష్టం చేస్తుంటారని గుర్తుచేశారు.పాకిస్థాన్ నిరంతరం మన దేశంపై కవ్వింపు చర్యలకు పాల్పడుతూ, దాడులు చేస్తోందని ఆయన మండిపడ్డారు. దేశ రక్షణ కోసం ఎంతో మంది యువకులు సైన్యంలో చేరుతున్నారని, వారి త్యాగాల వల్లే మనం ప్రశాంతంగా ఉండగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా, ఉగ్రవాదులతో జరిగిన పోరాటంలో వీరమరణం పొందిన తెలుగు బిడ్డ, సైనికుడు మురళీ నాయక్ గురించి ప్రస్తావిస్తూ, ఆయన మరణం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. మురళీ నాయక్ తల్లిదండ్రులతో తాను మాట్లాడి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశానని, ఆ కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. దేశ రక్షణలో సైనికుల పాత్ర వెలకట్టలేనిదని, వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించాలని అన్నారు. అనంతరం, చంద్రబాబు "భారత్ మాతాకీ జై" అంటూ నినాదాలు చేశారు. వీరమరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, సభలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.

## మహిళా ఆర్మీ అధికారులకు శాశ్వత కమిషన్ నిరాకరణ... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : షార్ట్ సర్వీస్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) కింద ఎంపికై, శాశ్వత కమిషన్ (పీసీ) తిరస్కరణకు గురైన మహిళా ఆర్మీ అధికారుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో వారిని సర్వీసు నుంచి విడుదల చేయవద్దని, వారి సేవలను దేశం ఉపయోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం జరిగిన విచారణలో ధర్మాసనం పలు కీలక వ్యాఖ్యలు చేసింది.మహిళా ఆర్మీ అధికారులకు శాశ్వత కమిషన్ నిరాకరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా, దేశ సరిహద్దుల్లో నెలకొన్న సున్నితమైన పరిస్థితులను పరోక్షంగా ప్రస్తావిస్తూ, "వారు తెలివైన అధికారులు. వారి సేవలను మీరు వేరే చోట ఉపయోగించుకోవచ్చు. ఇది కోర్టు చుట్టూ తిరగాల్సిన సమయం కాదు. దేశానికి సేవచేయడా నికి వారికంటూ మంచి స్థానం ఉంది. వారి స్థైర్యాన్ని దెబ్బతీయవద్దు" అని ధర్మాసనం హితవు పలికింది. పిటిషనర్లుగా ఉన్న అధికారులను, తదుపరి విచారణ వరకు సర్వీసుల నుంచి విడుదల చేయవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. భారత సైన్యానికి యువ అధికారులు అవసరమని, ఏటా కేవలం 250 మంది సిబ్బందికి మాత్రమే శాశ్వత కమిషన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహిళా అధికారుల విడుదలకు సంబంధించి ఎటువంటి స్టే ఇవ్వరాదని ఆమె కోర్టును అభ్యర్థించారు.మరోవైపు, పిటిషనర్ల తరఫున న్యాయవాది వాదిస్తూ, ఆపరేషన్ సిందూ ర్‌ను మీడియాకు వివరించిన ఇద్దరు మహిళా అధికారులలో ఒకరైన కల్నల్ సోఫియా ఖురేషీ ప్రతిభను ప్రస్తావించారు. సోఫియా గతంలోనూ సుప్రీంకోర్టును ఆశ్రయించారని, ఇప్పుడు ఆమె దేశం గర్వపడేలా సేవలు అందిస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు.

## ఢిల్లీలో హైఅలర్ట్: ఎయిర్ సైరన్ల టెస్టింగ్

న్యూఢిల్లీ : భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో, దేశ రాజధాని ఢిల్లీలో ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధమవుతోంది. ఎయిర్ సైరన్లను ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు. ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, సైరన్లు మోగినప్పుడు ప్రజలు ఎలా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై అవగాహన కల్పిస్తున్నారు.భారీగా భద్రతా బలగాలను మోహరించడం, కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయడం, కీలక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్లను అమర్చడం, మాక్ డ్రిల్స్ నిర్వహించడం వంటి చర్యలతో దేశ రాజధాని నగరం అప్రమత్తంగా ఉంది. సరిహద్దు రాష్ట్రాల్లో ఇప్పటికే పలు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్న క్రమంలో, ఢిల్లీలోనూ భద్రతను అత్యంత పటిష్టం చేశారు.ఢిల్లీలోని ప్రభుత్వ కార్యాలయాలు, కీలకమైన స్థావరాల్లో భద్రతను గణనీయంగా పెంచారు. ప్రజలు ఎక్కువగా సంచరించే మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘాను ముమ్మరం చేశారు.

## ఆర్మీ చీఫ్‌కు కేంద్రం కీలక అధికారాలు... ఏమిటీ టెరిటోరియల్ ఆర్మీ?



న్యూఢిల్లీ : పాకిస్థాన్ నుంచి ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రక్షణ వ్యూహంలో భాగంగా, అవసరమైన సందర్భాల్లో టెరిటోరియల్ ఆర్మీ సేవలను వినియోగించుకునేందుకు ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలను కట్టబెడుతూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. 'ఆపరేషన్ సింధూర్' పేరిట పాక్ కుతంత్రాలను తిప్పికొట్టేందుకు భారత్ సర్వసన్నద్ధంగా ఉన్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది.పాకిస్థాన్ వైపు నుంచి డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేయగా వాటిని భారత సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఈ నేపథ్యంలో, పాకిస్థాన్ సరిహద్దుల్లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు కుట్ర పన్నుతోందన్న నిఘా సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇందులో భాగంగా, భారత సైనిక సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు చేపట్టింది. అవసరమైతే, టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని తక్షణమే విధుల్లోకి పిలిపించి, రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేలా ఆదేశించే అధికారాన్ని ఆర్మీ చీఫ్‌కు అప్పగించింది.

**టెరిటోరియల్ ఆర్మీ అంటే?**

టెరిటోరియల్ ఆర్మీని క్లుప్తంగా 'సైనిక రిజర్వ్ దళం' అని చెప్పవచ్చు. దేశానికి క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు, సాధారణ సైన్యానికి మద్దతుగా నిలిచేందుకు ఈ దళాలు సిద్ధంగా ఉంటాయి. వీరికి కూడా రెగ్యులర్ సైనికులతో సమానంగా కఠినమైన శిక్షణ ఇస్తారు. అయితే, వీరు నిరంతరం సైన్యంతో ఉండరు. తమతమ ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటూనే, స్వచ్ఛందంగా దేశసేవలో పాలుపంచుకుంటారు. 1948లో భారత టెరిటోరియల్ ఆర్మీ చట్టాన్ని ఆమోదించగా, 1949లో ఇది అధికారికంగా కార్యకలాపాలు ప్రారంభించింది. ప్రస్తుతం ఈ దళంలో సుమారు 50 వేల మంది క్రియాశీలకంగా ఉన్నట్లు అంచనా.గతంలో 1962, 1965, 1971 యుద్ధ సమయాల్లో టెరిటోరియల్ ఆర్మీ భారత రెగ్యులర్ ఆర్మీతో కలిసి పోరాడింది. కేవలం యుద్ధ సమయాల్లోనే కాకుండా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా ఈ దళాలు సహాయక చర్యల్లో చురుగ్గా పాల్గొంటాయి. ఇటీవల కేరళ వరదల సమయంలో ప్రముఖ నటుడు మోహన్‌లాల్, టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా తనవంతు సేవలు అందించడం గమనార్హం.

**ధోనీ, కపిల్ దేవ్, అభినవ్ బింద్రా, అనురాగ్ ఠాకూర్, సచిన్ పైలట్ లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారులు**

భారత క్రికెట్ మాజీ కెప్టెన్ ఎం.ఎస్. ధోనీ, దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత అభినవ్ బింద్రా, కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత సచిన్ పైలట్ వంటి పలువురు ప్రముఖులు కూడా టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ హోదాలు కలిగి ఉన్నారు. నిర్దిష్ట కాలంపాటు సేవలు అందించిన వారికి పింఛను, ఇతర ప్రయోజనాలు (క్యాంటీన్, వైద్య సదుపాయాలు, ఎల్‌టీసీ) కూడా వర్తిస్తాయి. టెరిటోరియల్ ఆర్మీకి చెందిన అనేక మంది అధికారులు శౌర్య, విశిష్ట సేవా పురస్కారాలు అందుకున్నారు.

## సీఐడీ విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి, దేవినేని అవినాష్

గుంటూరు: వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి సీఐడీ విచారణకు హాజరయ్యారు. వైకాపా ప్రభుత్వ హయాంలో మంగళగిరి తెదేపా కార్యాలయంపై జరిగిన దాడికి సంబంధించి ఆయనపై కేసు నమోదైంది.ఈ క్రమంలో గుంటూరు సీఐడీ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. సజ్జలతో పాటు దేవినేని అవినాష్ విచారణకు వచ్చారు.సీఐడీ కార్యాలయం వద్దకు మాజీ మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజిని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి వచ్చారు. కోర్టు రోడ్డు వద్దే సజ్జల వాహనాన్ని పోలీసులు నిలిపివేశారు. దీంతో అక్కడి నుంచి సీఐడీ కార్యాలయానికి ఆయన నడుచుకుంటూ వచ్చారు. విచారణ నేపథ్యంలో అక్కడ పోలీసులు మోహరించారు. విచారణ అనంతరం సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు. తెదేపా కార్యాలయంపై దాడి కేసులో విచారణకు పిలిచారని ఆయన చెప్పారు. గతంలో పోలీసులు, ఇప్పుడు సీఐడీ అధికారులు విచారించారని తెలిపారు. బాధ్యత గల పౌరుడిగా హాజరయ్యానన్నారు. కార్యాలయంపై దాడి సమయంలో తాను ఉప ఎన్నికల హడావుడిలో ఉన్నానని.. కానీ దాడులను సమర్థించటం లేదని పేర్కొన్నారు.

## 'జెడ్ ప్లస్' కేటగిరీ భద్రత పునరుద్ధరించాలన్న జగన్...

### హైకోర్టులో విచారణ వాయిదా



అమరావతి: ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి హైకోర్టులో నిరాశ ఎదురైంది. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని, ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరుతూ ఆయన గురువారం ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం... తదుపరి విచారణను వేసవి తర్వాతకు వాయిదా వేసింది. తనకు ఉన్న ప్రాణహాని దృష్ట్యా సీఆర్‌పీఎఫ్ లేదా ఎన్ఎస్‌జీలతో సెక్యూరిటీ కల్పించాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని జగన్ అభ్యర్థించారు. తన నివాసం, కార్యాలయం వద్ద పటిష్టమైన భద్రతతో పాటు, జామర్లు, పూర్తిస్థాయిలో పనిచేసే బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని సమకూర్చాలని కోరారు. అయితే, కేంద్రం పట్టించుకోకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తనకు తగిన భద్రత కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోర్టును విన్నవించారు. తనకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రతను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత ఎలాంటి ముందస్తు సమాచారం గానీ, నోటీసు గానీ ఇవ్వకుండా తన భద్రతను భారీగా తగ్గించేశారని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

## భారత్-పాక్ ఉద్రిక్తత...

## బ్రిటన్ విదేశాంగ శాఖ మంత్రితో ఫోన్‌లో మాట్లాడిన జైశంకర్



న్యూఢిల్లీ : భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ ఇవాళ యూకే విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో టెలిఫోన్‌లో సంభాషించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని సమష్టిగా ఎదుర్కోవడంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు జైశంకర్ తెలిపారు. ఈ విషయంలో ఏమాత్రం వెనుకాడరాదని ఇరువురు నేతలు అభిప్రాయపడినట్లు ఆయన 'ఎక్స్' వేదికగా వెల్లడించారు."ఈ మధ్యాహ్నం యూకే విదేశాంగ మంత్రి డేవిడ్ లామీతో ఫోన్‌లో మాట్లాడాను. ఉగ్రవాద నిర్మూలనపై మేం చర్చించాం. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే అంశంపై ఆయనతో చర్చించాను" అని జైశంకర్ తన పోస్టులో పేర్కొన్నారు.జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మృతి చెందడంతో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో ఈ చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ దాడికి ప్రతిగా, భారత సాయుధ దళాలు మే 7వ తేదీన పాకిస్థాన్, పీవోకేలోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై నిర్దిష్ట దాడులు చేపట్టాయి.'ఆపరేషన్ సింధూర్' పేరిట చేపట్టిన ఈ చర్యల్లో భాగంగా, భారత సైన్యం, నౌకాదళం, వైమానిక దళం సమన్వయంతో పాకిస్థాన్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా స్థావరాలతో పాటు పీఓకేలోని మొత్తం తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను విజయవంతంగా ధ్వంసం చేశాయి. ఆ తర్వాత పాకిస్థాన్ సాయుధ దళాలు ఎల్ఓసీ వెంబడి డ్రోన్లు, ఇతర ఆయధాలతో దాడులకు పాల్పడ్డాయి. పాక్ చర్యలకు భారత్ దీటుగా స్పందిస్తోంది.

# గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలి



భీమవరం( రాయల్ జర్నలిజం))మే 9 : గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఆస్తుల రక్షణకు ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి హై పవర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మూడు వర్గాలుగా పంచాయతీ ఆస్తులను వర్గీకరించడం జరిగిందని, ఆస్తుల రక్షణకు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమై ఆక్రమణల గుర్తింపు మరియు తొలగింపు పురోగతిని సమీక్షించడానికి హైకోర్టు ఉత్తర్వులు మేరకు జిల్లా స్థాయి హై పవర్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేటగిరి "ఏ" లో స్వంతం మరియు భూ సేకరణలోని ఆస్తులకు సంబంధించిన సాధారణ రోడ్లు మరియు డ్రెయిన్లు, పశువుల పౌండ్లు, పశువుల షెడ్లు, సాధారణ మార్కెట్ ప్రాంతాలు, లేఅవుట్లలో 10% ఖాళీ స్థలాలు, ఉన్న పార్కులు, గ్రామ పంచాయతీలు కొనుగోలు చేసిన భూములు ఉంటాయని, కేటగిరి "బి" లో బహుమతులు, విరాళాలు, గ్రామ పంచాయతీలకు భూముల బదిలీ ద్వారా వచ్చినవి ఉంటాయని, అలాగేకేటగిరీ "సి" లో గ్రామ పంచాయతీలతో కూడినవి అనగా అన్ని ప్రభుత్వ వాటర్ వర్క్స్, అన్ని ప్రభుత్వ కోర్సులు, స్ప్రింగ్‌లు, రిజర్వాయర్‌లు, ట్యాంకులు, సిస్టర్న్‌లు, ఫౌంటైన్‌లు, బావులు, స్టాండ్ పైపులు మరియు ఇతర నీటి పనులు (ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 80 ప్రకారం) మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు, ట్యాంక్ బండ్‌లు మరియు అన్ని నీటి వనరులు మరియు పోరంబోకులు (మేత భూములు నూర్పిడి అంతస్తులు) దహనం మరియు శ్మశాన వాటికలు, పశువుల స్టాండ్‌లు, బండి స్టాండ్‌లుగా వర్గీకరించడం జరిగిందన్నారు. కేటగిరీలు ఎ %డ% బి కింద గుర్తించబడిన భూములకు సంబంధించిన భూముల రక్షణ బాధ్యత గ్రామ పంచాయతీపై మాత్రమే ఉంటుందని, కేటగిరీ 'సి' భూములకు సంబంధించిన భూముల రక్షణ గ్రామ పంచాయతీకి మాత్రమే కాకుండా రెవెన్యూ శాఖకు కూడా ఉంటుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ మెజర్‌మెంట్ బుక్, ఫీల్డ్ సర్వే అట్లాస్ మరియు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్‌ల ఆధారంగా గ్రామ పంచాయతీల భూమి ఆస్తుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఈ సందర్భంలో పంచాయతీ కార్యదర్శికి అవసరమైన సమాచారాన్ని అందించాలని తహసిల్దార్లకు సూచించారు. భూమి జాబితా వివరాలను పొందిన తర్వాత పంచాయతీ కార్యదర్శి గ్రామ సభను సమావేశపరిచి సమాచారాన్ని ధ్రువీకరించాలన్నారు. తరువాత గ్రామ పంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేసి, భూమి జాబితా వివరాలను చర్చించి, తీర్మానం చేయడం ద్వారా ఆమోదించాలని తెలిపారు. గ్రామసభ మరియు గ్రామ పంచాయతీ సమావేశాలలో ఏవైనా అభ్యంతరాలు వస్తే, నమోదు చేయబడిన ఆధారాల ప్రకారం వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ ఆమోదించిన గ్రామ పంచాయతీ భూమి జాబితా వివరాలను జిల్లా గెజిట్‌లో ప్రచురించాలని, ఆ సమాచారాన్ని వెబ్‌డొమైన్‌లో ఉంచి ఎప్పటికప్పుడు నవీకరించవచ్చు అన్నారు. పంచాయతీ యొక్క ఏదైనా ఆస్తి ఎవరైనా వ్యక్తి ఆక్రమణలో ఉందని దృష్టికి తీసుకురాబడినప్పుడు పంచాయతీ కార్యదర్శి సంబంధిత పార్టీకి నోటీసును అందించి, తొలగింపుకు ముందు క్లుప్త విచారణ చేయాలన్నారు. వాస్తవ తొలగింపు జరిగే ముందు పంచాయతీ కార్యదర్శి తగిన ఉత్తర్వులను జారీ చేయాలన్నారు. ఆక్రమణలు తొలగింపు సందర్భంలో పోలీస్ సహకారం తీసుకోవాలని తెలిపారు. తొలగింపు ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా తన అధికార పరిధిలోని గ్రామ పంచాయతీ ఆస్తులను రక్షించడానికి డివిజనల్ పంచాయతీ అధికారి ఈ కేసులపై నెలవారీ సమీక్ష నిర్వహిస్తారన్నారు. డిఎల్పిఓ జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చి నివేదికలను అనుసరించి రెండు నెలలకు ఒకసారి డిపిఓ కేసులను సమీక్షిస్తారని తెలిపారు. గ్రామ పంచాయతీ తొలగించబడిన ఆస్తిని ఆస్తి విలువను బట్టి కంచె వేయడం ద్వారా లేదా కాంపౌండ్ వాల్ నిర్మించడం ద్వారా మరియు నోటీసు బోర్డును ప్రదర్శించడం ద్వారా రక్షించాలని సూచించారు. పంచాయతీ ఆస్తుల ఆక్రమణపై శాశ్వత రిజిస్టర్‌ను అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించాలని, దానిని సంవత్సరంలో కనీసం రెండుసార్లు గ్రామసభ, గ్రామ పంచాయతీ సమావేశాలలో ధ్రువీకరించాల్సి ఉంటుందన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో, గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ బి రోడ్లకు ఇరువైపులా, సాగునీటి డ్రైన్స్, కాలువలకు సంబంధించిన ఆక్రమణలను గుర్తించి, సర్వే చేసి జాబితాను రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కమిటీ సభ్యులు జిల్లా అడిషనల్ ఎస్.పి వి.భీమారావు, జిల్లా పంచాయతీ అధికారి బి.అరుణశ్రీ , ఆర్ అండ్ బి ఎస్.ఇ ఎ.శ్రీనివాస్, ఇరిగేషన్ ఎస్.ఇ పి.నాగార్జున రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కె.ఎస్.ఎస్.శ్రీనివాసరావు, జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి బి.రవికాంత్, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, తదితరులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో 20న మున్సిపల్ కార్మికులు పనులు నిలుపుదల

## మున్సిపల్ పారిశుధ్య కార్మికుల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి




కాకినాడ( రాయల్ జర్నలిజం)మే 9 : మున్సిపల్ పారిశుద్ధ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని దేశవ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మె లో మున్సిపల్ పాల్గొనేందుకు శుక్రవారం ఉదయం కాకినాడలో స్థానిక మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృథ్వి చరణ్ కి ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం కాకినాడ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అంద చేయడమైనది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను (ఆప్కాస్ వర్కర్స్) పర్మినెంట్ చేయకుండా రిటైర్మెంట్ పేరుతో వారిని విధుల నుండి తొలగించారని, కనీసం ముందస్తు సమాచారం గా ఏ విధమైన నోటీసులు ఇవ్వకుండా విధుల నుండి తొలగిస్తున్నారని ఆయనఆవేదన వ్యక్తం చేసారు. 60 సంవత్సరాల వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తింపజేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని, వారసత్వ హక్కుగా కుటుంబీకులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు . కాకినాడ స్పెషల్ శానిటేషన్, టాయిలెట్ వర్కర్స్ లకు సుమారు ఐదు నెలలుగా జీతాలు చెల్లించలేదని, కార్మికులకు జీతాలు సకాలంలో మంజూరు కాక తీవ్ర ఇబ్బందులకు గురవుతూ అప్పులు ఊబిలో కరుకుపోతున్నారని, ప్రభుత్వం వెంటనే వారికి బకాయి జీతాలు చెల్లించాలని, మే 20వ తేదీన జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పనులు నిలుపుదల చేసి సమ్మెలో పాల్గొంటామని ఆయన అన్నారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి తుపాకుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాకినాడ స్పెషల్ శానిటేషన్, టాయిలెట్ కార్మికులకు జీతాలు పెండింగ్లో లేకుండా ప్రతినెల 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు చెల్లించాలని, బిల్లులు మంజూరు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతూ విధులు నిర్వహిస్తున్నారని వారికి నెల జీతాలు పూర్తిస్థాయిలో బిల్లులు చేయకుండా నాగాలతో బిల్లులు చేస్తూ కార్మికుల జీవితాలతో చెలగాడ వాడుతున్నారని, పెండింగ్ బిల్లులు మంజూరు కోసం ఆఫీసు కార్యాల చుట్టూ ప్రదర్శన చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు చిత్తశుద్ధిగా పనులు నిర్వహించకపోతే వారిపై యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు రాజేష్, సింగంపల్లి రమణ, జనపల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# కలిసి భోజనం చేసి చీర, లక్ష రూపాయలు అందించిన ఉప ముఖ్యమంత్రి

పిఠాపురం( రాయల్ జర్నలిజం))మే 9 : పిఠాపురం నియోజకవర్గం, యు.కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన 96 ఏళ్ల పోతుల పేరంటాలు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో, ఆయన విజయం సాధించాలని వేగులమ్మ తల్లికి పొర్లు దండాలు పెట్టి, అమ్మవారికి గరగ చేయిస్తానని మొక్కుకున్నారు. తన పింఛను సొమ్ము నుంచి రూ.2,500 చొప్పున పోగు చేసి, రూ.27వేలతో గరగ చేయించి సమర్పించారు. ఆమెకు తనతో కలిసి భోజనం చేయాలని ఉందని తెలిసిన వెంటనే, శుక్రవారం పేరంటాలు ని క్యాంప్ కార్యాలయానికి ఆహ్వానించి, ఆవిడతో కలిసి భోజనం చేసి, చీరను, లక్ష రూపాయల నగదును అందించిన ఉప ముఖ్యమంత్రి



# 13 న యుటిఎఫ్ ఆధ్వర్యంలో సూర్యకళామందిరంలో డి.ఎస్.సి. అవగాహన సదస్సు

## హాజరుకానున్న పోటీ పరీక్షల శిక్షణా నిపుణులు, పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు




కాకినాడ, ( రాయల్ జర్నలిజం)మే 9 : ఈనెల 13 వ తేదీ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డి.ఎస్.సి. అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకత్వం తెలిపారు.శుక్రవారం ఉదయం కాకినాడ యుటిఎఫ్ లో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి. రవి చక్రవర్తి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. ప్రభాకర వర్మ లు మీడియా తో మాట్లాడారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ ఆశయాలు గా కలిగిన యుటిఎఫ్ ఉపాధ్యాయుల శ్రేయస్సు, ప్రభుత్వ విద్యా రంగం పరిరక్షణ కోసం కృషి చేస్తూ సామాజిక సేవా, సహాయ కార్యక్రమాలు, విద్యా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా డి.ఎస్.సి. కొరకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈనెల 13 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గం నుండి కాకినాడ సూర్యకళామందిరంలో అవగాహన క్లాసులు ఏర్పాటు చేసామన్నారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షల శిక్షణా నిపుణులు, పూర్వ ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మరియు ఆయన బృందం హాజరై వివిధ అంశాలను బోధిస్తారని తెలిపారు. అదేవిధంగా సదస్సు కి హాజరైన వారికి లక్ష్మణరావు సౌజన్యంతో రూపొందించిన "విద్యా మనో విజ్ఞాన శాస్త్రం" స్టడీ మెటీరియల్ ఉచితంగా అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా మెటీరియల్ బుక్ ఆవిష్కరించారు. వివరములకు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు టి. రామలక్ష్మి (9959562666), కె. పెద్దిరాజు (9652677889) లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి. రవి చక్రవర్తి, జి. ప్రభాకర వర్మ లతో పాటు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెవివి నగేష్, నాయకులు కె.ఈశ్వరరావు, కాంట్రాక్టు లెక్చరర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంకు మరలుదాం: కె.బాబూరావు



తాళ్లరేవు ( రాయల్ జర్నలిజం)మే 9 : తాళ్ళరేవు మండలం పి.మల్లవరం పంచాయతీ ప్రాంగణంలో జరిగిన రైతు గ్రామ సభలో కరప సబ్ డివిజన్ అసిస్టెంట్ అగ్రికల్చర్ అధికారి కె.బాబూరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ రైతూ భూమాత ను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కావునా ప్రతీ ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం వైపు మరలాలని, క్రమేపీ రసాయనాలు, ఎరువులు వాడకాన్ని తగ్గిస్తూ కాషాయాలు, ఘన, ద్రవ జీవామృతం లు అలవాటు చెయ్యాలి అని ఈ విధంగా సుమారు 5 సంవత్సరాలు పాటు చేయగలగితే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు తీయవచ్చు అన్నారు. సర్పంచ్ పంపన రామకృష్ణ మాట్లాడుతూ మల్లవరం పంచాయతీ లో రైతులు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రం రైతు ధూళిపూడి వెంఊ(బాబి) మాట్లాడుతూ గత సంవత్సరం కాలంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులు మరికొంత మంది రైతులు ను ప్రోత్సహించాలని, అందరం సంఘటితం గా ప్రకృతి వ్యవసాయం చేద్దామని, వారికి కావలసిన సూచనలు సలహాలు మరియు కషాయాలు, పిండ్లు (వేప, ఆముదం) అందుబాటులో ఉంచుతామని తెలిపారు, ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులు దడాల సత్తికొండ, రాయుడు సింహాచలం, బాదం ఏడుఊ, అబ్బిరెడ్డి నాగేశ్వరరావు, పేరాబత్తుల భైరవమూర్తి, విళ్ల సత్యనారాయణ, రాంబాబు, పేరాబత్తుల వెర్రి బాబు లను ఘనంగా సన్మానించి, మామిడి మొక్కలు, విత్తనాలు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఏపిసియన్ఎఫ్ సిబ్బంది యంటి ధనలక్ష్మి, సంధ్య, రమణీ, వెంకటలక్ష్మి, భవానీ, విజయలక్ష్మి, నేహా, తులసి, అరుణ, శారద, సుధ, చిరంజీవి, వాడపల్లి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి ఇసుక సమావేశం నిర్వహించిన కలెక్టర్




అమలాపురం( రాయల్ జర్నలిజం)మే 9 : నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా స్టాక్ యార్డ్లకు ఇసుకను తరలించాలని కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ మరియు కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వర్షాకాల రుతుపవన సమయంలో భవన నిర్మాణానికి అవస రమైన ఇసుక నిల్వలను స్టాక్ యాడ్ లలో ఉంచాలని సూచించారు పట్టా భూము లలో ఇసుక తవ్వకాలు నిర్వహిం చేందుకు పర్యా వరణ అనుమతులు ఐదు చోట్ల రావడం జరిగిందని, వెంటనే ఇసుక త్రవ్వకాలు భూయజమానుల ద్వారా కానీ టెండర్ల ద్వారా కానీ నిర్వహి ంచి స్టాక్ యార్డులకు తరలించేందుకు చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు అమలాపురం జొన్నాడ, గోపాలపురం స్టాక్ యార్డ్ ల వద్ద, వాహనాల పా ర్కింగ్ ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూసుకోవా ల న్నారు. స్టాక్ యాడ్ల వద్ద వాహనాలు రాక పోకలకు అనువుగా సుస్థిరమైన మార్గాలు ఏర్పాటు చేయా లన్నారు. పొడగట్లపల్లి రీచ్లో ఇసుక ను కాకినాడ జిల్లా భవన నిర్మాణ అవసరాలకు కేటాయించడం జరిగింద న్నారు జిల్లా రవాణా అధికారి జిల్లాలో 20 మెట్రిక్ టన్నులు లోడుకి మించి తిరుగుతున్న వాహనాలపై కేసులు బ నా ం ు ం చా ల ని ఆదేశించారు, జిల్లా ఆర్ అండ్ బి ఇంజనీర్లు జిల్లాలో ఉన్న బలహీనమైన బ్రిడ్జిలు స్థితి గతులపై నివేదికలు రూపకల్పన చేసి ఆయా బ్రిడ్జిల వద్ద పరిమితికి మించి వాహనాలు రాకపో కలు సాగించకుండా నిషేధిత చర్యలు చేప ట్టాలన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలపై నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు పీ శ్రీకర్ డి అఖిల కే మాధవి, గనులు భూగర్భ శాఖ సహాయ సంచాలకులు ఎల్ వంశీధర్ రెడ్డి, ఆర్టీవో డి శ్రీనివాసరావు ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి ఆర్ అండ్ బి ఎస్ ఈ బి రాము, రియాల్టీ ఇన్స్పెక్టర్ టి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఉగ్రవాదం పై భారత చేసిన ఒక చారిత్రాత్మకమైన ఆపరేషన్

## నాయకత్వం వహించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి అభినందనలు.
## భారత జవానులకు సెల్యూట్ : రాష్ట మంత్రి కొలుసు పార్ధసారధి



ఏలూరు/నూజివీడు,మే 09, శుక్రవారం:నూజివీడు సబ్ కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ పహల్గామ్ లో పర్యాటకుల మీద దాడి చేసి 26 మంది మరణానికి కారణమైన ఉగ్రవాదులకు సంబంధించి పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోనీ శిబిరాలపైన ఈ ఆపరేషన్‌లో భారత సైన్యం, నావికాదళం,వైమానిక దళం సమన్వయంతో ఖచ్చితమైన దాడులు చేసి, ఉగ్రవాద సంస్థ జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయాన్ని,వారి శిబిరాలను ధ్వంసం చేశాయన్నారు.భారత జవానులు చేసిన పోరాటం చరిత్రలో సువర్ణ అధ్యాయంగా నిలిచిందని సెల్యూట్ చేస్తున్నానని అన్నారు. భారతదేశం ఉగ్రవాదంపై ఎంత కఠినంగా వ్యవహరిస్తుందో మరోసారి స్పష్టం చేశాయని అన్నారు. భారత సైనికులు ధైర్య సహసాలు యువతకు దేశభక్తిని మరింత పెంచాయన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకుంటున్న చర్యల వల్ల అభివృద్ధి చెందిన దేశాల కంటే మన ఆర్థిక వ్యవస్థ ఎంతో మెరుగ్గా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం త్రివిధ దళ అధిపతిలతో కలసి ఎటువంటి నిర్ణయం తీసుకున్నను వారికి మనమంతా బాసటగా నిలవాలని రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌర సంబధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బచ్చు స్మరణ్ రాజ్,అర్బన్ హౌసింగు యస్ఇ యం. కృష్ణయ్య,హౌసింగు పిడి జి.సత్యనారా యణ,డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు,జిల్లా, మండల వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఎస్ ఆర్ స్టేడియంలో వాకర్ సభ్యులు జయహో భారత్



ఏలూరు)( రాయల్ జర్నలిజం)
స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెహల్గాం దాడికి బదులుగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా మన భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఎస్ఎం అక్బర్ మాట్లాడుతూ మన దేశ సమగ్రతను దెబ్బతీయాలని శత్రుదేశం కుట్రలు పన్నుతున్న వేళ మనమందరం కలిసికట్టుగా మన దేశానికి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు.అధ్యక్షులు పత్తిపాటి నాగ విఘ్నేశ్వర రావు మాట్లాడుతూ నిన్న అర్ధరాత్రి ప్రారంభమైన ఆపరేషన్ సింధూర్ 2.0 కూడా విజయవంతం కావాలని ఆకాంక్షించారు .వాకర్ సభ్యులందరూ మన భారత సైన్యానికి అభినం దనలు, కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో గౌరవ అధ్యక్షుడు అక్బర్,వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగ విఘ్నేశ్వర రావు, మహిళా వాకర్ అసోసియేషన్ అధ్యక్షురాలు మేరీ మాణిక్యం,జల్లా వీరభద్ర రావు,జంపా సూర్యనారా యణ,మేడపల్లి



ఏసుబాబు,సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ,జగదీష్ న్,ఎస్.కె సత్తార్,ఎస్.కె లాల్ సాహెబ్,నెరసు చిరంజీవి ,గిరీష్,కూర్మారావు,అధిక సంఖ్యలో మహిళా వాకర్ సభ్యులు,ఫుట్బాల్ క్రీడాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని భారత విజయాన్ని కాంక్షిస్తూ భారత్ మాతాకీ జై అనే నినాదాలతో వాకర్ సభ్యులందరూ భారత సైన్యానికి అభినందనలు తెలిపారు.

## 11 వ తేదీ సాయంత్రం జంగారెడ్డిగూడెం పిరమిడ్ వద్ద..
# బుద్ధపౌర్ణమి నృత్య సంగీత ధ్యాన జ్ఞాన సంబరాలు

జంగారెడ్డిగూడెం(మే 9):
ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం పట్టణంలోని శేషాద్రినగర్ నందలి శ్రీగౌరి సుభద్ర పిరమిడ్ ధ్యానమందిర అనుబంధ మైత్రేయ మందిరంలో వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని మే 11,ఆదివారం సాయంత్రం ఆరు గంటల నుండి తొమ్మిది గంటల వరకూ బుద్ధపౌర్ణమి నృత్య సంగీత ధ్యాన జ్ఞాన సంబరాలు 2025నిర్వహిస్తున్నట్లు ది జంగారెడ్డిగూడెం పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ ప్రకటించింది. ప్రతీ సంవత్సరం పూజ్య పితామహా సుభాష్ పత్రీజీ ఆశీస్సులతో బుద్ధపౌర్ణమిని నృత్య సంగీత ధ్యాన జ్ఞానానుసంధానంగా జంగారెడ్డిగూడెం పిరమిడ్ ట్రస్ట్ వైభవంగా నిర్వహిస్తోందని, ఈ క్రమంలో 11 వ తేదీ ఆదివారం సాయంత్రం ఆరు గంటల నుండి ఏడు గంటల వరకూ చిన్నారులచే నృత్య ప్రదర్శన అనంతరం ఏడు గంటల నుండి ఏడున్నర వరకూ ఈతకోటకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ వై. కృష్ణవేణి చే బుద్ధజయంతి - ఆధ్యాత్మిక విశేషం అనే అంశంపై






ప్రసంగం,ఏడున్నర నుండి ఎనిమిదిన్నరవరకూ ప్రత్యక్ష సంగీత ధ్యాన కార్యక్రమంలో భాగంగా శ్రీ షణ్ముఖ ప్రియ సంగీత అకాడమీ వారిచే వీణాకచేరీ-సామూహిక ధ్యానం కే చండీప్రసన్న ఆధ్వర్యంలో ద్వారంపూడి శ్రీదేవిరెడ్డిచే వీణావాయిద్య కార్యక్రమం ధ్యానుల సామూహిక ధ్యానానుసంధానంతో జరుగుతుందని,ఎనిమిదిన్నర నుండి తొమ్మిది గంటల వరకూ అతిధులకు సత్కారం, చిన్నారులకు బహుమతి ప్రధానం అనంతరం సాత్విక శాకాహార అల్పాహార విందు ఉంటుందని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొన వల్సినదిగా పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్షకార్యదర్శులు కాకి రామకృష్ణ, తటవర్తి కృష్ణ తెలిపారు. ధ్యానం ద్వారా మానసిక వికాసం,శారీరక ఆరోగ్యం పొందే అంశాలపై పిరమిడ్ ట్రస్ట్ సమావేశంలో సభికులకు తెలియజేయడంతో పాటు పౌర్ణమి ధ్యానం విశిష్టతను గురించి వివరిస్తుందని ట్రస్ట్ ప్రతినిధులు ఆహ్వానించారు

# బాలికలు ఉన్నత చదువులు చదవాలి: సర్పంచ్ చాముండేశ్వరి



ముమ్మిడివరం/ఐ.పోలవరం(మే 9):
కొమరగిరి రామారావు పేట లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కిషోరి వికాసం వేసవి ప్రత్యేక ప్రచారాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ వరసాల విజయ చాముండేశ్వరి హాజరై ప్రతి బాలిక ఉన్నత చదువులు చదువుకొని ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలన్నారు. శుక్రవారం కొమరగిరి పంచాయతీ రామారావు పేట లో జరిగిన కిషోర్ వికాసం కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. ఎంపీటీసీ సఖిలే పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లలు క్రమశిక్షణతో మసులుకొని లక్ష్యాన్ని సాధించాలని వివరించారు. కిషోరి వికాసం వేసవి ప్రత్యేక ప్రచారాల్లో భాగంగా రెండవ తారీఖున మండలం పరిధిలోని అన్ని సచివాలయాలలో ప్రారంభోత్సవం నిర్వహించుకుని ప్రతి మంగళ శుక్రవారాలు నిర్దేశితా అంశాలతో జూన్ 10 వ తారీఖు వరకూ కిషోరి బాలికలకు ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు విస్తరణ అధికారి సిహెచ్ నాగలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృష్టి సాగించడానికి స్త్రీ మూల కారణమని అయితే 18 ఏళ్లు పూర్తయిన తర్వాతే ప్రతి బాలిక వివాహం చేసుకొని తల్లి కావాలని లేనియెడల గర్భిణీ స్త్రీ రక్తహీనత మరియు లోపపోషణకు గురై మాతృ శిశు మరణాలు సంభవించే అవకాశం ఉందని వివరించారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి కోఆర్డినేటర్ శిరీష బాల్యవివాహాల వలన ఎదురయ్యే శారీరక మానసిక సామాజిక ఆర్థిక ఇబ్బందులను కిషోరీ బాలికలకు వివరించారు.2006 బాల్య వివాహ నిరోధక చట్టం లోని అంశాలను మహిళా పోలీసు మల్లీశ్వరి బాలికలకు వివరించారు. అనంతరం రామారావు పేట గ్రామంలో నినాదాలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో



అంగన్వాడీ కార్యకర్త ఆదిలక్ష్మి సహాయకురాలు సత్యవతి, ఆశా కార్యకర్త అనంతలక్ష్మి స్థానిక పెద్దలు అధిక సంఖ్యలో కిషోర బాలికలు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్...

## సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు




ఏలూరు)( రాయల్ జర్నలిజం)
దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ అని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు.భారత నియంత్రణ రేఖ వద్ద పాక్ సైన్యం భారత పోస్టులపై కాల్పులతో విరుచుకుపడిన నేపథ్యంలో వారితో వీరోచితంగా పోరాడి మురళి నాయక్ తీవ్ర బుల్లెట్ గాయాలతో యుద్ధరంగంలోనే వీరమరణం పొందారని తెలిపారు.రాష్టానికి చెందిన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ యుద్ధభూమిలో నే ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు.ఆపరేషన్ సింధు పేరుతో పాకిస్తాన్ తో విరోచితంగా పోరాడుతున్న భారత సైనికులకు అందరం మద్దతుగా నిలవాలని కోరారు.దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళికి ఘనంగా నివాళులర్పించారు.మురళి నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పనుల పురోగతిని పరిశీలించిన మంత్రి తుమ్మల







అశ్వారావుపేట /ఆర్ సి(మే 09) :
తెలంగాణ రాష్ట్రంలో కాళేశ్వరం తర్వాత అతి పెద్ద సాగునీటి, తాగునీటి ప్రాజెక్టు అయిన సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో గల సుమారు ఏడు లక్షల ఎకరాలకు పైగా సాగునీరు అందించే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ని 2024 సంవత్సరం, ఆగస్టు నెల లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా పంప్‌హౌస్‌లు ప్రారంభించి, ఈ సంవత్సరం మార్చి 3న ట్రయల్ రన్ నిర్వహించి గోదావరి నుంచి 405 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు, శుక్రవారం రోజున దమ్మపేట మండలం, గండుగులపల్లి గ్రామంలో పనుల పురోగతిని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. తదనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ములకలపల్లి మండలం, మాదారం దగ్గరలో ఇటీవల సీతారామ ప్రాజెక్టు కాలువలో సూపర్ ఫాస్ట్ పిల్లర్ కూలిన 48.30 ప్రాంతాన్ని కి వెళ్ళి పిల్లర్ పనుల వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే వానాకాలం సీజన్ జూన్ నాటికి కాలువ సంబంధించిన అన్ని పనులు పూర్తిచేసుకుని నీటి విడుదలకు సిద్ధంగా ఉండాలి అని, గోదావరికి నీటి ప్రవాహం రావడంతోనే సీతారామ ప్రాజెక్ట్ ద్వారా పూర్తిస్థాయిలో సాగర్ కెనాల్ కు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు వ్యవసాయ వానాకాలం సీజన్‌కి నీరు అందించాలని అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,

# ముగిసిన ఎల్ఆర్ఎస్ గడువు.. హెచ్ఎమ్డీఏకు ఎన్ని కోట్ల ఆదాయమంటే

హైదరాబాద్: తెలంగాణలో లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం గడువు ముగిసింది. హెచ్ఎండీఏ పరిధిలో రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది. గడువు ముగిసినా ఫీజులు చెల్లించవచ్చు, అయితే రాయితీ ఉండదు. ఇక ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించినా ప్రొసీడింగ్స్‌లో జాప్యం జరుగుతోంది అంటున్నారు జనాలు. వేర్వేరు శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడమే కారణం. నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. మరోసారి గడువు పొడిగించే అవకాశం లేదని అంటున్నారు అధికారులు. ఆ వివరాలు..గత కొన్ని రోజులుగా తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. అయితే ఇకపై కూడా ప్రజలు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించవచ్చని.. కాకపోతే రాయితీ వర్తించదని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో ఎల్ఆర్ఎస్ కింద రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది. ఇటీవల పెంచిన మూడు రోజుల గడువు కూడా ముగియడంతో ఇక నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజులపై రాయితీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు. ప్రొసీడింగ్స్ కోసం నిరీక్షిస్తున్న జనాలు...

ఎల్ఆర్ఎస్ గడువు ముగిసినా సరే.. సమస్యలు మాత్రం అలానే ఉన్నాయి. కొందరు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెండు నెలలు గడిచినా ప్రొసీడింగ్స్ ఇంకా పూర్తి కాలేదు. దాంతో నెలల నుంచి ప్రొసీడింగ్స్ కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందిన. అయితే ఉన్నతస్థాయిలో.. హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటికీ ఎల్1 అనుమతుల్లో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎల్ఆర్ఎస్ ప్రారంభమైనప్పటి నుంచి గడువు ముగిసే వరకు హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 70 వేల మందిపైనే రుసుము చెల్లించగా...కేవలం 4 వేల వరకు మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేశారు. రుసుము చెల్లించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తొలుత క్షేత్రస్థాయిలో (ఎల్1 క్లియరెన్సు) పరిశీలిస్తారు.ప్రారంభంలో రెవెన్యూ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ నుంచి ఏఈ, తర్వాత హెచ్ఎండీఏ నుంచి జేపీవో లేదా ఏపీవో పరిశీలించి నివేదికను అనుమతులకు పంపిస్తారు. అయితే ఇప్పటికే ఎల్1 తనిఖీలు పూర్తయినా.. ప్రొసీడింగ్స్ ముందుకు కదలడం లేదు. ఇందు కోసం చాలామంది హెచ్ఎండీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫీజు చెల్లించిన వారందరికీ నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.వాస్తవానికి ఎల్ఆర్ఎస్ గడువు.. మార్చి 31కే ముగిసింది. అయితే అప్పటికి కూడా చాలా మంది ఎల్ఆర్ఎస్ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం మరో గడువు ఇచ్చింది. ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పెంచారు. మేనెల ప్రారంభం నాటికి గడువు ముగిసినా.. ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చేయించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గడువు ముగియడంతో.. రాయితీ వర్తించదు.ఎల్ఆర్ఎస్ అంటే ఏంటి..ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే ఎల్ఆర్ఎస్. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే.. అనగా 2020లో ఈ ఎల్ఆర్ఎస్

## ఉద్యోగంలో చేరిన తొలిరోజే.. అమ్మ బాబోయ్, ఇలాంటి పని చేశావేంట్రా..!



హైదరాబాద్: ఉద్యోగంలో చేరిన తొలిరోజే ఓ యువకుడు సంస్థకు టోపీ పెట్టాడు. బేగంపేటలోని జెప్టో కార్యాలయంలో స్టోర్‌ప్యాకర్‌గా చేరిన యువకుడు గుట్టు చప్పుడు కాకుండా రెండు ఐఫోన్‌లు కొట్టేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. సీసీటీవీ పరిశీలించిన స్టోర్ యాజమాన్యం చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.'నమ్మినానపోస్తే పుచ్చి బూరలైనట్లుంది' మనోడి కథ. పాపం ఉపాధి లేదని ఉద్యోగం ఇస్తే.. అన్నం పెట్టాలనుకున్న సంస్థకే సున్నం పెట్టేందుకు ప్రయత్నించాడు. కొలువులో చేరిన తొలిరోజే తన 'చేతి'వాటం చూపించాడు. గుట్టు చప్పుడు కాకుండా సైలెంట్‌గా పని కానిచ్చేశాడు. లక్షల విలువైలన రెండు యాపిల్ ఐఫోన్లు కొట్టేశాడు. హైదరాబాద్ బేగంపేటలోని ఓ ప్రముఖ ఆన్‌లైన్ నిత్యావసరాల సంస్థ కార్యాలయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్టోర్‌ప్యాకర్‌గా విధుల్లోకి చేరిన మరుక్షణమే రెండు విలువైన ఐఫోన్‌లను కొట్టేశాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ ప్రాంతానికి చెందిన గౌతమ్ అంకిత్ ఈ నెల 3న బేగంపేటలోని ఎఫ్‌డీఆర్ఆర్‌డీ టవర్స్‌లో ఉన్న జెప్టో కార్యాలయంలో స్టోర్‌ప్యాకర్‌గా విధుల్లో చేరాడు. కార్యాలయాన్ని ఒకసారి పరిశీలిస్తానని చెప్పి లోపలికి వెళ్లిన అతడు.. అక్కడ స్టోర్ చేసి పెట్టిన రెండు ఖరీదైన ఐఫోన్‌లను చాకచక్యంగా కొట్టేశాడు. ఆ తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయిన గౌతమ్.. తిరిగి విధులకు రాలేదు. కొద్దిసేపటి తర్వాత స్టోర్‌లో నిర్వహించిన ఆడిట్‌లో రెండు ఐఫోన్‌లు కనిపించకపోవడంతో నిర్వాహకులు అప్రమత్తమయ్యారు. వెంటనే సీసీ కెమెరాల పుటేజీని పరిశీలించారు. అందులో గౌతమ్ అంకిత్ ఆ సెల్‌ఫోన్‌లను దొంగిలించడం స్పష్టంగా కనిపించింది. దీంతో వెంటనే వారు బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేస నమోదు చేసుకున్న పోలీసులు గౌతమ్ అంకిత్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద ఉన్న రెండు ఐఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.కాగా, ఇటీవల హైదరాబాద్ నగరంలో ఇలాంటి చోరీలు పెరిగిపోతున్నాయి. ఉద్యోగం కోసం వచ్చిన వారు నమ్మకాన్ని వమ్ము చేస్తూ ఇలాంటి నేరాలకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని రోజుల క్రితం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా చేరిన మహిళ రోగుల వద్ద నుంచి నగలు, డబ్బులు దొంగిలించిన ఘటన మరవకముందే ఈ కొత్త ఉదంతం వెలుగులోకి రావడం గమనార్హం. ఉద్యోగం పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఏపీలో మరో కొత్త నేషనల్ హైవే రూ. రూ.5,417 కోట్లతో.. ఈ రూట్‌లో 4 లైన్లుగా, ఆ ప్రాంతానికి మహర్దశ



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం జాతీయ రహదారుల పనులకు ఊతం ఇచ్చింది. రాయలసీమ ప్రాంతానికి అమరావతికి మధ్య రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి 544డి పనులు వేగవంతం చేశారు. నిలిచిపోయిన పనులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే ఈ రహదారి అందుబాటులోకి రానుంది. దీనితో రాయలసీమ ప్రాంత ప్రజలకు అమరావతికి ప్రయాణం సులభం కానుంది.ఆంధ్రప్రదేశ్‌లో నేషనల్ హైవేలు, మిగిలిన ప్రధాన రోడ్ల పనుల్లో కూటమి ప్రభుత్వం స్పీడ్ పెంచింది. కొత్త ప్రాజెక్టులతో పాటుగా ప్రస్తుత పనులు కొనసాగుతున్న వాటిపైనా ఫోకస్ పెట్టింది. పాత ప్రాజెక్టుల్ని త్వరగా పూర్తి చేసి.. కొత్తవాటిని త్వరగా ప్రారంభించే దిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని రోడ్లకు ప్రాధాన్యం ఇస్తోంది. రాయలసీమ జిల్లాల నుంచి అమరావతికి కనెక్టివిటీ పెంచే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా రాయలసీమను అమరావతి ప్రాంతాన్ని కలిపే.. ముఖ్యమైన రోడ్డుకు సంబంధించిన పనుల్ని వేగవంతం చేశారు.ఈ మేరకు గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి 544డి పనులు వేగంగా జరుగుతున్నాయి. గతం ప్రభుత్వం వినుకొండ మండలం చీకటీగలపాలెం వరకు మాత్రమే పనులు చేయగా.. ఆ తరువాత పనులు ముందుకు సాగలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కేజీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జి.వి.ఆంజనేయులు పనుల్ని పర్యవేక్షిస్తూ వేగవంతం చేస్తున్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులు జరుగుతున్నాయి. శావల్యాపురం దగ్గర రైల్వే ట్రాక్ అవతల నుంచి నేషనల్ హైవే ఏర్పాటు చేయడానికి సర్వే చేస్తున్నారు. కొంకేరు వాగు దగ్గర కొలతలు తీసుకుంటున్నారు. దీనికి సంబంధించి శావల్యాపురం రైతుల పొలాల్లో హద్దు రాళ్లు కూడా ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి మార్గంలో కలిసేలా బైపాస్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు.గుంటూరు-కర్నూలు జాతీయ రహదారి 544డి పనులు గత ప్రభుత్వంలో పనులు ఆగిపోయాయి. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం వాటిని పూర్తి చేసే పనిలో ఉంది. రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి చర్యలు చేపట్టారు అధికారులు.. రైతుల పొలాల్లో హద్దు రాళ్లు ఏర్పాటు చేయడంతో.. త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉంది. ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది అంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం నుంచి రాష్ట్ర అమరావతి అమరావతికి రావడానికి కీలమైన రోడ్డు కావడంతో ఆ పనుల్ని మరింత వేగవంతం చేయనున్నారు అధికారులు.ఈ నేషనల్ హైవే-544డిలో అనంతపురం నుంచి గుంటూరు వరకు రెండు కీలక ప్యాకేజీలను నాలుగు లైన్లుగా విస్తరించనున్నారు. బుగ్గ-గిద్దలూరు మధ్య 135 కి.మీ, వినుకొండ-గుంటూరు మధ్య 84.80 కి.మీ కలిపి మొత్తం 219.80 కి.మీ విస్తరణ పనుల కోసం.. మొత్తం రూ.5,417 కోట్లను ఖర్చు చేయనున్నారు. అయితే ఈ హైవేకు సంబంధించి రెండు ప్యాకేజీల్లో 21 చోట్ల బైపాస్‌లు రానున్నాయి. వినుకొండ-గుంటూరు ప్యాకేజీలో రోడ్డు అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డులో పేరేచర్ల సమీపంలో కలిసేలా ప్లాన్ చేశారు. మొత్తం మీద ఈ హైవే పనులు వేగవంతం అయ్యాయ

# మాట నిలబెట్టుకున్న కలెక్టరమ్మ..



హైదరాబాద్: నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తన మాట నిలబెట్టుకున్నారు. పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన మడుగులపల్లి కేజీబీవీ విద్యార్థిని పుట్ల ప్రసన్నకు ఉచిత విమాన టికెట్ అందించారు. 600 మార్కులకు 563 సాధించిన ప్రసన్న మే 17న తొలిసారిగా విమానంలో విశాఖపట్నం వెళ్లనుంది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కలెక్టర్ ఈ మేరకు ప్రోత్సహకాన్ని ప్రకటించారు.%నల్గొండ జిల్లాకు చెందిన కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి విద్యార్థిని తొలిసారిగా విమానం ఎక్కనుంది. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు పదో తరగతి పరీక్షల ముందు జిల్లా ఇలా త్రిపాఠి కేజీబీవీ విద్యార్థినులకు ఓ హామీ ఇచ్చారు. టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిని తన సొంత ఖర్చులతో విమానంలో పంపిస్తానని ప్రకటించారు. ఇచ్చిన హామీ మేరకు ఇటీవల విడుదలైన టెన్త్ పరీక్షా ఫలితాల్లో సత్తా చాటిన మడుగులపల్లి ఖ+దీఎకి చెందిన పుట్ల ప్రసన్న అనే విద్యార్థినికి విమాన టికెట్ అందించారు.మే 17న విద్యార్థిని తొలిసారిగా విమానం ఎక్కి విశాఖపట్నం వెళ్లనుంది. అక్కడ మూడు రోజుల పాటు గడపనుంది. కాగా, ప్రసన్న 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్నను అభినందించారు. టెన్త్ పరీక్షలకు ముందు కనగల్‌లోని ఖ+దీఎ పాఠశాలను సందర్శించినప్పుడు కలెక్టర్ ఈ హామీ ఇచ్చారు. కేజీబీవీల్లో చదివే విద్యార్థినులను ప్రోత్సహించడానికి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన వారికి విమాన టికెట్ ఫ్రీగా స్పాన్సర్ ఇస్తానని హామీ ఇచ్చారు.ఈ మేరకు ప్రసన్నతో పాటు మడుగులపల్లి ఖ+దీఎ ప్రత్యేక అధికారి కె. సునీత కూడా విశాఖ వెళ్లనున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ కలెక్టరే స్వయంగా చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.. పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడం చాలా ముఖ్యమని అన్నారు. దీనివల్ల మిగతా విద్యార్థులు కూడా కష్టపడి చదవడానికి ప్రేరణ పొందుతారని చెప్పారు. ప్రసన్న చాలా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిందని అభినందించారు. ప్రసన్నకు విమాన ప్రయాణం ఒక మంచి అనుభూతిని ఇస్తుందన్నారు.ఇదిలా ఉండగా.. యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంత రావు గురువారం (మే 8) సంస్థాన్ నారాయణపూర్ ఎస్సీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాల వార్డెన్‌ను ఘనంగా సన్మానించారు. ఆ పాఠశాల పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించినందుకు, 95 శాతం మార్కులు సాధించిన హాస్టల్ విద్యార్థికి మార్గనిర్దేశం చేసినందుకు ఆయనను అభినందించారు.

## గిరిజనులు రేవంత్ సర్కార్ తీపి కబురు.. ఈనెల 18న కొత్త పథకం ప్రారంభం




హైదరాబాద్: తెలంగాణలోని గిరిజనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శుభవార్త తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూ.12,600 కోట్లతో 'ఇందిరా సౌరగిరి జలవికాస పథకం' ప్రారంభించనుందని అన్నారు. ఈ నెల 18న నాగర్‌కర్నూల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. ఐదేళ్లలో 2.10 లక్షల మంది గిరిజన రైతులకు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించటమే ఈ పథకం లక్ష్యమన్నారు.తెలంగాణ సర్కార్ గిరిజనులకు గుడ్‌న్యూస్ చెప్పింది. వారి కోసం కొత్త పథకం ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న 'ఇందిరా సౌరగిరి జలవికాస పథకం' గిరిజనుల ఆర్థిక స్వావలంబనకు గొప్ప అవకాశమని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా మన్ననూరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 18న ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని వెల్లడించారు. సచివాలయంలో గురువారం ఈ పథకంపై జరిగిన సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. గిరిజనులకు ఆర్‌వోఎఫ్ఆర్ చట్టం కింద కేటాయించిన భూములను పూర్తిస్థాయిలో సాగులోకి తెచ్చి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని తెలిపారు.ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.12,600 కోట్లు కేటాయించిందని భట్టి వెల్లడించారు. రాబోయే ఐదేళ్లలో 2.10 లక్షల మంది రైతులకు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. పోడు భూములను సాగు చేయడానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించిన రాష్ట్రం భారతదేశంలో మరేదీ లేదని ఆయన అన్నారు. ఈ పథకం కింద ఎంపిక చేసిన గ్రామాల్లో జల వనరుల కోసం జియోలాజికల్ సర్వేలు, బోర్లు వేయడం, సోలార్ పంపుసెట్లు అమర్చడం, ప్లాంటేషన్, డ్రిప్ ఇరిగేషన్ వంటి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అవకాడో, వెదురు, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అంజీర్ వంటి లాభదాయకమైన పంటల సాగు, ప్రకృతి వ్యవసాయంపై గిరిజనులకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. ఐటీడీఏ ప్రాజెక్టు, విద్యుత్, ఉద్యానవన శాఖల అధికారులు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని భట్టి విక్రమార్క తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణ భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన రైతుల సాగునీటి సమస్య పరిష్కారం అవ్వడమే కాక.. వారి ఆర్థిక స్థితిగతులు కూడా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

## మా జవాన్లు తలచుకుంటే.. పాక్ ప్రపంచపటంలో లేకుండా పోతుంది: సీఎం రేవంత్

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు మద్దతుగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్రానికి, సైన్యానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. పాకిస్తాన్ దుశ్చర్యలకు భారత సైన్యం తగిన బుద్ధి చెబుతుందని ఆయన హెచ్చరించారు. తెలంగాణ ప్రజలంతా సైన్యానికి అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయాలు చేయమని.. అందరం ఒక్కతాటిపైకి వస్తారన్నారు. ఆ వివరాలు..పహల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కి దేశ ప్రజల నుంచే కాక.. అన్నిపార్టీల నుంచి మద్దతు లభిస్తుంది. ఉగ్రమూకలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న భారత సైన్యానికి అన్ని వైపుల నుంచి సంఘీభావం లభిస్తుంది. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. హైదరాబాద్‌లో భారత సైన్యానికి మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం సాయంత్రం 6.45గంటలకు సీఎం రేవంత్ భారతీయ జెండా పట్టుకుని బయటకు రాగా అధికారులు.. ఇతర మంత్రులు ఆయనను అనుసరించారు. ఈ సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు.తాము ఎన్నికలప్పుడే రాజకీయాలు చేస్తామని.. మిగతా సమయాల్లో మేమంతా ఒక్కటే.. అందరం భారతీయులం అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాక ఉగ్రవాదంపై పోరాటం విషయంలో కేంద్రానికి, సైన్యానికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. జవాన్లకు అండగా నిలిచేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు సీఎం రేవంత్. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులకు మన సైన్యం గట్టి సమాధానం చెప్పిందన్నారు. పాకిస్థాన్‌కు స్వాతంత్ర్యం ఇచ్చిందే భారతదేశమని.. మన ఆర్మీ తలచుకుంటే.. పాక్‌ని ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని..అందుకు ఎంతో సమయం పట్టదన్నారు.సీఎం రేవంత్ మాట్లాడుతూ.. "మా దేశ సరిహద్దుల్లోకి చొచ్చుకు వచ్చిన ఉగ్రవాదులను ప్రోత్సహించిన పాకిస్థాన్ పాలకులారా... ఒక్కటి గుర్తుపెట్టుకోండి... మా వీర జవాన్లు తలుచుకుంటే ప్రపంచపటంలో పాకిస్థాన్ అనే దేశమే ఉండదు. దొడ్డిదారిన మా దేశంలో ప్రవేశించి మా తల్లులు, ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేశారు.. భారతీయులపై దాడులు చేస్తామంటూ ఉగ్రవాదులు విర్రవీగారు... వారికి మద్దతు ఇచ్చిన మీకు, ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ ద్వారా బుద్ధిచెప్పాం.. ఈ మహత్ కార్యక్రమం వెనుక 140 కోట్ల భారతీయులున్నారు.

# దేశ రక్షణలో తెలుగు జవాన్ వీర మరణం.. సెల్యూట్ టు మురళీనాయక్

అమరావతి :భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీనాయక్ అమరుడయ్యారు. సత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. మురళీనాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని వారు ప్రకటించారు. ఆయన అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహిస్తామని తెలిపారు. మురళీ స్వగ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. 'ఆపరేషన్ సిందూర్'కు ప్రతీకారంగా పాకిస్థాన్ సైన్యం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, యుద్ధ విమానాలను మనదేశం పైకి ప్రయోగించింది. వీటిని మన సైనిక బలగాలు ఎక్కడికక్కడ కూల్చేశాయి. ఈ క్రమంలో జమ్మూ కాశ్మీర్ సరిహద్దులో పాకిస్థాన్ సైన్యం కాల్పుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ మురళీ నాయక్ అమరుడయ్యారు. మురళీనాయక్‌ది సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండా.. శనివారం ఆయన పార్థివ దేహం సొంత ఊరికి తీసుకురానున్నారు. మురళీ నాయక్ మరణంతో తల్లిదండ్రులు శ్రీరాం నాయక్, జ్యోతీ బాయిలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మురళీనాయక్ సోమందేపల్లి మండలం నాగినాయని చెర్వుతాండాలో పుట్టి పెరిగారు.. సోమందేపల్లిలోని విజ్ఞాన్ పాఠశాలలో చదివారు. మురళి మరణంతో కుటుంబంలో, సొంత ఊరిలో తీవ్ర విషాదచాయలు అలముకున్నాయి. మురళీ నాయక్.. పాకిస్థాన్ జవానుల కాల్పుల్లో అమరుడయ్యారా?.. లేదంటే ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమణం పొందారా అనే విషయంలో స్పష్టత రావాల్సి ఉంది. మురళీ నాయక్ మృతిపై ఇండియన్ ఆర్మీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు.తెలుగు జవాన్ మురళినాయక్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. ' దేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు నివాళులు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అంటూ ట్వీట్ చేశారు.'ఆపరేషన్ సిందూర్ లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధభూమిలో పోరాడుతూ మన రాష్ట్రానికి చెందిన మురళి నాయక్ వీరమరణం పొందడం నన్ను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం గడ్డంతాండ పంచాయతీ కల్లి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ చూపిన ధైర్య,సాహసాలు రాష్ట్రానికే గర్వకారణం. మురళి నాయక్ పార్థివ



దేహానికి రాష్ట్రప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపిస్తాం. ఆయన కుటుంబానికి అన్నివిధాలా అండగా నిలుస్తాం' అంటూ మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు.

## 'గ్రేట్ ఎస్కేప్'.. జస్ట్ మిస్‌రా బుడ్డోడా.. డ్రైవర్ గారూ మీరు సూపరండీ..



కంకిపాడు: కృష్ణాజిల్లా కంకిపాడులో ఓ బాలుడు చావు అంచుల వరకు వెళ్ళొచ్చాడు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బ్రేక్ వేయడంతో పెను ప్రమాదం తప్పింది. బాలుడు రోడ్డు దాటుతుండగా ఈ ఘటన జరిగింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఘోరం జరిగి ఉండేది. ఈ సంఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ వైరల్ అవుతోంది. డ్రైవర్ ని స్థానికులు ప్రశంసిస్తున్నారు. అసలేం జరిగిందో తెలుసా?మృత్యువు అంచు వరకు వెళ్లొస్తే.. చావు నోట్లో తలపెట్టి వస్తే.. అమ్మ బాబోయ్ తలచుకుంటే ఒంట్లో వణుకు పుడుతుంది. ఓ చిన్న పిల్లాడికి అలాంటి పరిస్థితి ఎదురయ్యింది. చావు అంచుల వరకు వెళ్లి.. తృటిలో తప్పించుకున్నాడు. జస్ట్ మిస్, సెకన్ల వ్యవధిలో పెద్ద ప్రమాదం తప్పిపోయింది. అది కూడా ఆర్టీసీ అప్రమత్తంగా ఉండటంతో ఈ బుడ్డోడు సురక్షితంగా బయటపడ్డారు. కృష్ణాజిల్లా కంకిపాడులో జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించిన సీసీ ఫుటేజ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కృష్ణాజిల్లా కంకిపాడు సినిమా హాలు సెంటర్‌లో రోడ్డు పక్కన షాపులు, ఇళ్లు ఉంటాయి. ఆ రోడ్డులో నుంచే రోజూ బస్సులు కూడా తిరుగుతుంటాయి. అయితే ఓ ఆర్టీసీ బస్సు కంకిపాడు సినిమా హాలు సెంటర్ వైపుగా వచ్చింది.. అదే సమయంలో ఓ బాలుడు రోడ్డుదాటే ప్రయత్నం చేశాడు. బాలుడు ఒక్కసారిగా రోడ్డుపైకి రావడంతో డ్రైవర్ షాకయ్యాడు.. వెంటనే సడన్ బ్రేక్ వేసి బస్సును ఆపేశాడు. డ్రైవర్ అప్రమత్తతో రెప్పపాటులో బాలుడు ప్రాణాలతో బయటపడ్డాడు. ఆర్టీసీ డ్రైవర్ కనుక సమయానికి బ్రేక్ వేయకపోయుంటే పరిస్థితి వేరేగా ఉండేది. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డ్రైవర్ సడన్ బ్రేక్ వేసి బాలుడి ప్రాణాలు కాపాడాడు. ఈ ఘటనకు సంబంధించిన సీసీ ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఆర్టీసీ డ్రైవర్‌ను స్థానికులు అభినందించారు. ఆర్టీసీ డ్రైవర్ అప్రమత్తతతో బాలుడు ప్రమాదం నుంచి బయటపడ్డాడు.ఈ వీడియో చూసిన తర్వాత కచ్చితంగా ఆర్టీసీ డ్రైవర్‌ను మెచ్చుకోవాల్సిందే.. బాలుడు రోడ్డుకు అవతలివైపు నుంచి ఒక్కసారిగా వచ్చేశాడు.. డ్రైవర్ వెంటనే గమనించి అలర్ట్ అయ్యారు. వెంట్రుకవాసిలో అన్నట్లుగా సడన్ బ్రేక్ వేయడంతో పెద్ద ప్రమాదమే తప్పిపోయింది. ఈ వీడియోను గమనిస్తే.. ఓ వ్యక్తి మరొకరికితో కలిసి రోడ్డు దాటే ప్రయత్నం చేస్తున్న సమయంలో వారి పక్కనే ఉన్న బాలుడు హఠాత్తుగా రోడ్డుకపైకి పరిగెత్తడం కనిపించింది. ఆ వ్యక్తి బాలుడికి బంధువని చెబుతున్నారు.. పిల్లవాడిని ఇలా రోడ్డు దగ్గరకు తీసుకొచ్చి అజాగ్రత్తగా ఉంటే ఎలా అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

## మరో వివాదంలో వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు..



అమరావతి: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు మరో వివాదంలో చిక్కుకున్నారు. అన్నవరం సత్యదేవుని ఆలయంలో స్వామివారి కళ్యాణం అనంతరం అక్షింతలు ఆలస్యం కావడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ అధికారులను దుర్భాషలాడారు. 'వాడెవడు.. వాడి పెత్తనం ఏమిటిక్కడ?' అంటూ వ్యాఖ్యానించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో ఆయన ప్రవర్తనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదివరకూ ఆయన దళిత యువకుడి హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అనంతబాబు మరో వివాదంలో చిక్కుకున్నారు. అన్నవరం సత్యదేవుని ఆలయంలో హంగామా చేశారు.. స్వామివారి కళ్యాణం తర్వాత అక్షింతలు ఆలస్యం కావడంతో రెచ్చిపోయారు.. ఏకంగా ఆలయ అధికారులపై దుర్భాషలాడారు. 'వాడెవడు.. వాడి పెత్తనం ఏమిటిక్కడ?'.. అంటూ కామెంట్స్ చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుండగా.. అనంతబాబు ప్రవర్తనపై విమర్శలు వస్తున్నాయి. అన్నవరం సత్యదేవుని ఆలయంలో గురువారం స్వామివారి కళ్యాణం ముగిసిన అనంతరం అక్షింతలు ఆలస్యమవడంతో అనంతబాబు.. ఆలయ అధికారులపై ఇలా ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.వ్రాలని పట్టుబట్టారట. ఈవో సుబ్బారావును రప్పించి ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేసిన విజువల్స్ బయటికి వచ్చాయి. ఈ సమయంలోనే ఆలయ పీఆర్‌ఓను 'వాడెవడు.. వాడి పెత్తనం ఏంటి ఇక్కడ' అంటూ దూషణలకు పాల్పడి అక్కడినుంచి వెళ్లిపోయారు. అనంతబాబు అనుచరులు సైతం.. పీఆర్‌ఓకి ఓవరాక్షన్, వెధవ వేషాలు అంటూ దూషించారు. ఈ వీడియో వైరల్ కావడంతో అనంతబాబు తీరును భక్తులు తప్పుబడుతున్నారు. అనంతబాబు దళిత యువకుడు సుబ్రహ్మణ్యాన్ని చంపిన (కాకినాడలో 2022 మే 19న సుబ్రహ్మణ్యం హత్య జరిగింది. కేసులో ఆరోపణలపై అరెస్టై జైలుకు వెళ్లి మధ్యంతర బెయిల్‌పై వచ్చారు. ఇటీవల ఈ కేసు విచారణకు సంబంధించి ప్రాసిక్యూషన్‌కు సహకరించేందుకు రాజమహేంద్రవరానికి చెందిన న్యాయవాది, పౌరహక్కుల నేత ముప్పాళ్ల సుబ్బారావును ప్రత్యేక న్యాయవాదిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఆ తర్వాత అనంతబాబు ఓ వీడియో వివాదంలో కూడా చిక్కుకున్నారు.. తాజాగా అన్నవరం ఆలయంలో జరిగిన ఘటనతో ఎమ్మెల్సీ అనంతబాబు తీరు చర్చనీయాంశమైంది.ఎమ్మెల్సీ అనంతబాబు ఫోటోపై వివాదం ఇదిలా ఉంటే.. మీసాల స్వామిగా భక్తులకు అభమిస్తున్న అన్నవరం సత్యదేవుడు.. సౌభాగ్యదాయిని అనంతలక్ష్మీ అమ్మవార్ల కళ్యాణం గురువారం రాత్రి వైభవంగా జరిగింది. శిరస్సుపై మంగళకరమైన జీలకర్ర, బెల్లం మిశ్రమాన్ని సుముహూర్త వేళ అర్చకస్వాములు అలంకరించిన కమనీయ దృశ్యాన్ని తిలకించి భక్తజనం పరవశించింది.. ముత్యాల తలంబ్రాలు ముచ్చటగా కురిసిన వేళ ఆధ్యాత్మిక తన్మయత్వంతో మధురానుభూతి పొందారు. సుప్రభాత సేవతో ఆరంభమై.. గురువారం తెల్లవారుజాము 3 గంటలకు సుప్రభాతసేవ, ఉదయం 8 గంటలకు ఘనస్వస్తి, చతుర్వేదపారాయణ, 9 గంటలకు అంకురార్పణ, ధ్వజారోహణం, కంకణధారణ, దీక్షావస్త్రధారణ కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం 4 గంటలకు గ్రామం నుంచి అమ్మవారికి మంగళసూత్రాలు, చుట్లు, నల్లపూసలు, స్వామివారికి యజ్ఞోపవేతం సన్నిధానానికి తెచ్చారు. స్వామిని వెండి గరుడ వాహనం, అమ్మవారిని గజ వాహనం, సీతారాముల వారిని వెండి పల్లకీపై ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు.

## ముందు నుంచి పాకిస్థాన్‌ని కట్టడి చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమే: విజయశాంతి

హైదరాబాద్: పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను దేశంలోని పార్టీలన్నీ స్వాగతిస్తున్నాయి. ఇక దీనిపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి స్పందిస్తూ, పాకిస్థాన్‌ను కట్టడి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్రను గుర్తు చేశారు. 1965, 1971 యుద్ధాలలో కాంగ్రెస్ ప్రభుత్వాల చర్యలను ఆమె ప్రస్తావించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు ఈ సమస్యను వాడుకుంటున్నా రని ఆమె విమర్శించారు. అంతేకాక పాకిస్థాన్‌ని ముందు నుంచి కట్టడి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. ఆ వివరాలు..పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టి.. ఉగ్రమూకలను తుదముట్టిస్తుంది. ముష్కరులే లక్ష్యంగా చేసుకుని ఇండియన్ ఆర్మీ దాడులు చేస్తోంది. దేశంలోని పార్టీలన్ని.. ఆపరేషన్ సిందూర్‌ని స్వాగతిస్తూ.. భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తున్నాయి. తెలంగాణలో కూడా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా భారీర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు దీనిలో పాల్గొన్నారు. పాకిస్థాన్‌కు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కీలక వ్యాఖ్యలు చేస్తూ.. ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ వివరాలు..భారత్‌పైకి ఉగ్రవాదులని ఉసిగొలుపుతున్న పాకిస్థాన్‌ని కట్టడి చెయ్యడంలో మొదటి నుంచీ ముందున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అనడంలో



ఏలాంటి సందేహం లేదన్నారు విజయశాంతి. 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం జరిగినప్పుడు పాక్ నడిబొడ్డు వరకూ మన సైన్యాన్ని నడిపించి.. ఆదేశం వెన్నులో వణుకు పుట్టించింది ఆనాటి ప్రధానమంత్రి లాల్ బహదూర్ గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. ఆ తర్వాత 1971లో తూర్పు పాకిస్తాన్‌ని విడగొట్టి నేటి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించింది ఆనాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గారి నాయకత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అని తెలిపారు విజయశాంతి.వీరిని స్ఫూర్తిగా తీసుకుని తర్వాతి భారత ప్రభుత్వాలు.. ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా వ్యవహరిస్తూనే ఉండి తీరుతాయి అన్నది సత్యం అన్నారు విజయశాంతి. అయితే కొంతమంది మాత్రం సోషల్ మీడియాలో రాజకీయ ప్రయోజనం కోసం ఈ సమస్యను ప్రస్తావిస్తున్నప్పటికీ, ప్రజలెవ్వరమూ రాజకీయం అనే కోణంలో ఈ అంశాన్ని చూడటం లేదు అన్నారు. అలానే ఆ కొందరు కూడా దీన్ని అర్థం చేసుకోగలగాలని అభిప్రాయపడుతున్నాను అంటూ విజయశాంతి చురకలు వేశారు.ఇక భారత్, పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో అగ్రరాజ్యం అమెరికా రంగంలోకి దిగింది. ఇరు దేశాల మధ్య సఖ్యతకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో భారత దేశ విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌తో.. అమెరికా సెక్రటరీ మార్కో రూబియో ఫోన్‌లో మాట్లాడారు. అంతేకాక పాకిస్తాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్‌కు కూడా మార్కో రుబియో ఫోన్ చేశారు. తక్షణమే రెండు దేశాలు ఉద్రిక్తతలను ఆపేయాలని హితవు పలికారు. ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలకు అమెరికా మద్దతు ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఇరు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొనాలని ఆయన ఆకాంక్షించారు.

## ఏపీలో కొత్తగా దేశంలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్.. ఆ ప్రాంతానికి మహర్దశ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిని అభివృద్ధి చేయడంలో వేగం పెంచింది. కృష్ణా నది దగ్గరలోని నాలుగు గ్రామాలను రాజధాని పరిధిలోకి తెచ్చి, అక్కడ స్పోర్ట్స్ సిటీని నిర్మించాలని యోచిస్తోంది. రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించడంతో, త్వరలోనే పనులు మొదలయ్యే అవకాశం ఉంది. అంతేకాదు, దేశంలోనే అతిపెద్ద క్రికెట్ స్టేడియం కూడా ఇక్కడే నిర్మించనున్నారు. ఈ మేరకు ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిపై ఫుల్ ఫోకస్ పెట్టింది.. తాజాగా అమరావతిలో స్పోర్ట్స్ సిటీకి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ జిల్లాలోని కృష్ణా నదికి దగ్గరగా ఉన్న నాలుగు గ్రామాలను రాజధాని పరిధిలోకి తీసుకురానున్నారు. త్రిలోచనాపురం, మూలపాడు, కోటికలపూడి, జమీమాచవరం గ్రామాలను ఎంపిక చేశారు. ఈ గ్రామాల్లో భూములను సేకరించేందుకు గ్రామసభలు నిర్వహించారు.. రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారు. స్పోర్ట్స్ సిటీ కోసం ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నారు. ఇటీవల కృష్ణా నదిలో ఉన్న చినలంక, పెదలంక దీవులను పరిశీలించారు.. కానీ అవి వరదలకు మునిగిపోయే అవకాశం ఉంది.. అందుకే వాటిని వద్దనుకున్నారు. వాటికి దగ్గరలో ఉన్న ఈ నాలుగు గ్రామాలను ఎంపిక చేశారు.మూలపాడులో ఇప్పటికే రెండు క్రికెట్ స్టేడియాలు ఉన్నాయి.. ఈ ప్రాంతం స్పోర్ట్స్ సిటీకి అనువుగా ఉంటుందని భావిస్తున్నారు. మూలపాడు నుంచే అమరావతికి గ్రాండ్ ఎంట్రెన్స్ వే ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నారు. కృష్ణా నది మీదుగా ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని కూడా ప్రతిపాదనలు ఉన్నాయి. అందుకే ఈ నాలుగు గ్రామాలను ఎంచుకున్నట్లు సమాచారం. మూలపాడులోనే అంతర్జాతీయ క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ఆలోచన ఉంది. గురువారం జరిగిన గ్రామసభల్లో రైతులు భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. త్వరలోనే స్పోర్ట్స్ సిటీ నిర్మాణం దిశగా అడుగులు



పడనున్నాయి. ఈ స్పోర్ట్స్ సిటీతో పాటుగా అక్కడే దేశంలోనే అతిపెద్ద ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంను నిర్మించాలని కూడా ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అక్కడ 2వేల ఎకరాల వరకు సేకరించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మాణంపై అధ్యయనం కోసం ఇటీవల మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఓ టీమ్ గుజరాత్‌లోని అహ్మదబాద్ క్రికెట్ స్టేడియాన్ని కూడా పరిశీలించారు.

**అమరావతి భూసేకరణకు రైతుల అంగీకారం**

మరోవైపు పల్నాడు జిల్లాలో రాజధాని అమరావతి అవసరాల కోసం ప్రభుత్వం రెండో విడత భూసేకరణ చేపట్టింది. పెదకూరపాడు నియోజకవర్గంలోని అమరావతి మండలంలో రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకం ఉందని రైతులు గ్రామసభలో చెప్పారు. మొత్తం 9,617.58 ఎకరాల భూమిని సేకరించడానికి ప్రభుత్వం రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటోంది. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. .రైతులు రాజధాని అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఏపీ ప్రభుత్వం అమరావతి మండలంలోని వైకుంఠపురం, పెదమద్దూరు, యండ్రాయి గ్రామాల్లో సభలు నిర్వహించింది. కర్లపూడి, లేమల్లె గ్రామాల్లో బుధవారం గ్రామసభలు జరిగాయి. ఈ సభల్లో రైతులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ముఖ్యమంత్రి రైతులకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారని ఎమ్మెల్యే ప్రవీణ్ అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువస్తుందని ఆయన చెప్పారు. రాజధానిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల గురించి రైతులు అడిగారు. ఇప్పుడు సేకరించే 10 వేల ఎకరాల్లో ఎలాంటి అభివృద్ధి చేస్తారో చెప్పాలని కోరారు. ఐటీ కంపెనీలు విశాఖకు, పరిశ్రమలు శ్రీసిటీకి కేటాయిస్తున్నారని ముఖ్యమంత్రి చెబుతున్నారని రైతులు అన్నారు. అమరావతిలో ఏ కంపెనీలు తీసుకొచ్చి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తారో ప్రకటించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్నా అమరావతి రాజధాని అని గెజిట్ నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేదని రైతులు ప్రశ్నించారు.భూములు తీసుకుంటే, తమకు ఇచ్చే ప్లాట్లు రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డుకు తూర్పు వైపున ఇవ్వాలని రైతులు కోరారు. ప్రస్తుతం ఎకరాకు రూ.60 వేల చొప్పున కౌలు ఇవ్వాలని, ఏటా పది శాతం పెంచాలని కోరారు. తమ గ్రామాల్లో భూములు తీసుకోవాల్సి వస్తే, మాకు ఇచ్చే ప్లాట్లు రైల్వేస్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డుకు తూర్పు వైపున ఇవ్వాలి అన్నారు రైతులు. ఖరీఫ్ సీజన్ కోసం భూములు సిద్ధం చేసే జూన్ నాటికే రైతులకు కౌలు ఇవ్వాలని రైతులు కోరారు. రైతులకు ఇచ్చే ప్లాట్లు తనఖా పెట్టుకుని పిల్లల చదువు కోసం బ్యాంకులో రుణం తీసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ప్రభుత్వ, ఆలయ భూముల్లో కాకుండా రిజిస్ట్రేషన్ చేసిన భూముల్లోనే ప్లాట్లు ఇవ్వాలని కోరారు. రైల్వే ప్రాజెక్టుకు ఎక్కువ భూమి తమ నుంచే తీసుకుంటున్నందున, తమ పిల్లలకు రైల్వేలో ఉద్యోగాలు ఇవ్వాలని రైతులు కోరారు. రైతుల విజ్ఞప్తులపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

# Indian Railways: Powering India's growth

With strategic investments, technological advancements and a visionary public policy approach, Indian Railways is redefining connectivity, efficiency, and sustainabilityThe Indian Railways, often regarded as the crouching tiger of India's growth story, is one of the world's most remarkable yet under-discussed examples of how strategic investments in infrastructure and connectivity-focused public policy can yield exponential dividends for national development. The progress made by Indian Railways (IR) over the past decade (2014-2024) could well be considered its golden period of growth and transformation, making it one of the fastest-growing railway networks globally.What sets India's railway story apart, making it a lesson for countries and regions with similar growth ambitions? The key lies in a public policy approach best summarised as: planning for the railways has been done with Bharat and for Bharat.This approach recognizes that the railway system must remain both world-class and affordable, fulfilling its essential role as the common person's mode of transport while simultaneously supporting India's industry, commerce, and the ambition of a $5 Trillion economy. Every day, 22.4 Million people rely on Indian Railways as an integral part of their economic lives, and the system must grow in tandem with their aspirations.This transformation required revolutionising business operations. Historically, Indian Railways faced criticism for slow modernisation and infrastructure constraints. However, many fail to recognise the crucial shift in priorities. While the total network length has gradually increased to 68,000 km since 1950, a more significant achievement is the expansion of track kilometers, which has grown to an impressive 132,000 km today, enhancing capacity and efficiency.A decade-on-decade comparison highlights the scale of progress. Between 2014 and 2024, Indian Railways laid 31,000 km of new tracks compared to just 14,900 km in the preceding decade (2004-2014). Similarly, cumulative freight loading surged from 8,473 million tons to 12,660 million tons, revenue generation soared from `8.64 Lakh Crore to `18.56 Lakh Crore, and electrification expanded from 5,188 km to over 44,000 km, significantly reducing carbon footprints. The development of world-class Dedicated Freight Corridors (2,741 km, compared to none in the previous decade) has further bolstered efficiency. Locomotive production nearly doubled from 4,695 to 9,168 units, while coach manufacturing rose from 32,000 to 54,000 units. Across all productivity and performance indices, Indian Railways has set new benchmarks.A major reform was the merger of the Railway Budget with the General Budget-a decision still lamented by some who hold onto outdated perspectives. Historically, inadequate financing led to a thin spread of resources across a vast backlog of pending projects. However, focused investments have changed the landscape, with Gross Budgetary Support (GBS) soaring to `8.25 Lakh Crore over the last decade, compared to just `1.56 Lakh Crore in the preceding 10 years.One of the most significant upcoming milestones is the completion of the railway link to Srinagar, featuring some of the world's tallest bridges and longest tunnels, seamlessly connecting the valley to the national network. Additionally, Indian Railways is on track to become the first major railway system to achieve 100 per cent electrification, ensuring seamless connectivity while reducing dependence on fossil fuels and drastically cutting carbon emissions.

# Humanism and the world

The human race stands at a critical juncture, where its unchecked expansion and relentless exploitation of the natural world threaten its own survival. The pressing need to amend Protagoras' aphorism "Man is the measure of all things" has never been more urgentIs humanism as a philosophy leading to human extinction? The search for an answer must begin with the Greek sophist Protagoras' frequently-qouted aphorism, "Man is the measure of all things." It is generally considered to be the best encapsulation of the central message of humanism which asserts the centrality of humankind's place in the cosmic order of things, including both the quotidian and historic flows of time. The value of everything, according to the Humanist weltanschauung has to be judged by its impact on the well-being of humans. It, however, does not refer to half of humankind-women. This was obviously because gender had not become an issue in public discourse in Protagoras' time. He lived from 490 to 420 BCE. As things have changed vastly since then and the first amendment to his aphorism should make it read as. "Humankind is the measure of all things."The need for the second amendment arises from the nature of humankind's relationship with other living beings-animals, birds, fish and plants-the essence of which is relentless exploitation of these by people, which is driving them to extinction. Significantly, the theme of Earth Day, 2019, observed, as in every year, on April 22, was "Protect our Species." Elizabeth Kolbert writes in The Sixth Extinction: An Unnatural History (first published in 2014), "Very, very occasionally in the distant past, the planet has undergone change so wrenching that the diversity of life has plummeted. Five of these ancient events were catastrophic enough that they're put in their own category: the so-called Big Five. In what seems like a fantastic coincidence, but is probably no coincidence at all, the history of these events is recovered just as people come to realise that they are causing another one."It has become increasingly clear since the book first came out in 2014 that the sixth extinction is around the corner. The causes are well-known. Seabed mining is destroying unique ecosystems besides taking pollution to the deep sea. Rivers bring toxic industrial waste from hinterlands and, as in the case of stretches of Yamuna close to Delhi, make it impossible for fish to survive in their waters. Oil spills pollute hundreds of square miles. Increasing carbon emission is making sea water acidic and hence inhospitable to marine life. The consumption of plastic bags, hunting, poaching, the arrival of invasive species, have disastrous effects.Container ships are killing a growing number of whales through accidents. Japan's murderous whaling expeditions are killing hundreds of whales. Global warming has worsened matters.All this is the result of human activity, which has increased sharply as a result of growing human population, which, currently around 8.2 Billion, is, pace UN projections, set to peak at 10.3 Billion by the mid-1980s. According to another estimate, it is expected to exceed 10 Billion by 2060. It is not just their sustenance demands that are increasing with their numbers. Market capitalism, with advertising as its cutting edge, is manufacturing demands for ever new consumer goods and leisure activity.The result is pressure on nature, resources and space. Animal habitats and forests, for example, are destroyed to make room for townships, factories and roads, and rail lines linking them. Trees are cut en masse to provide for lumber for construction, firewood and the furniture industry.Not surprisingly, Ian Johnston's report in The Independent of the United Kingdom of 31 May, 2017, cited scientists writing in a special edition of the magazine, Nature, that humans were causing the sixth mass extinction of life on earth.



Chris Jasurek's piece in The Epoch Times of October 31, 2018, cites a World Wildlife Fund report as stating that humans have killed about 60 per cent of animals on the planet since 1970.The future of humans themselves is at stake. Population increase is an important cause of accelerating human activity. Referring to the soaring increase in global population under way, Desmond Morris predicts in The Naked Ape: A Zoologist's Study of the Human Animal, that time will come when "the densities we are now experiencing in our major cities would exist in every corner of the globe. The consequences of all this for all forms of wild animals is obvious. The effect it would have on our own species is equally depressing."Morris adds shortly thereafter, "Long before our populations reach the levels envisaged above we shall have broken so many of the rules that govern our biological nature, that we shall have collapsed as a dominant species. Many exciting species have become extinct in the past and we are no exception." Those dismissing Morris' prediction as alarmist can argue that the human mind, which accounts not only for the survival of the species but its dominance over nature through technology, will find a way of preventing this. Nothing of the sort. Technology would remain a formulation on paper if the environment in which it has to be applied disappears.More important, the devising and application of technologies would require continued and serious application of the mind. Paul Shepard writes in Thinking Animals: Animals and the Development of Human Intelligence, "the mind and its organ, the brain, are in reality that part of us most dependent on the survival of animals. We are connected to animals by sinews that link speech to rationality, insight, intuition, and consciousness." He states that people everywhere had "a profound, inescapable need for animals" which "are used in the growth and development of the human person, in those most priceless qualities which we lump together as 'mind.' Animal images and forms play a critical role in the shaping of personality, identity, and social consciousness. Animals are among the first inhabitants of the mind's eye. They are "basic to the development of speech and thought."The progressive extinction of species will have a devastating effect on the human mind, and a progressive decline of the mind will have its own disastrous consequences. The mind is the home of reason and consciousness. As the basis of analytical thought, reason is the cutting edge of the mind.Its possession has enabled humankind to create a civilisation tailored to cater to its needs, fancies and craving for luxuries, and based on the exploitation of all other species, who are considered inferior as they do not have the ability to reason. The argument will, of course, be that reason would enable people to recognise the deadly consequence of their way of life and retreat from the brink of the precipice.Such optimism is unwarranted. Reason is an instrument, and not humankind's defining attribute, and is often overpowered by passion and the urge for self-indulgence. The consequences of global warming and what is to be done to combat it are well known. Yet people are unable to overcome the growing desire for creature comforts, which is so overwhelming that they are incapable of jettisoning it. Many now join the Taliban or other groups whose obscurantist doctrines do not stand rational interrogation—as many in Nazi Germany joined the Sturm Abteilung (SA) and the Schultz Staffein (SS) steeped in Hitler's racist doctrine. If the first instance reflects the failure of rationality, the second indicates the triumph of hatred over reason, Not many today realise that their human supremacist worldview and ruthless exploitation of non-human living beings is facilitating their own extinction. Instead of killing, they need to nurture and cherish all animals, birds, fish and plants. The second amendment to Protagoras' aphorism should transform it to read, "Humankind is the preserver and protector of all beings."

# US Asks Citizens To Leave Lahore, Explosion In Rawalpindi



The Indian Army is continuing its intensity of attacks on the air defence systems in Pakistan and the Operation Sindoor is being conducted with the same precision as well. The same can be under if we look at the fact that Indian Army has communicated about the neutralising of the air defence system in Lahore, Pakistan.After India officially communicated through a statement about the neutralising of the Lahore air defence system, the United States Embassy has taken pretty substantial decision.The United States Embassy in Lahore has immediately instructed its citizens to leave the city on priority and seek shelter at the earliest.Due to reports of drone explosions, downed drones, and possible airspace incursions in and near Lahore, the U.S. Consulate General in Lahore has directed all consulate personnel to shelter-in-place. The Consulate has also received initial reports that authorities may be evacuating some areas adjacent to Lahore's main airport.U.S. citizens who find themselves in an area of active conflict should leave if they can do so safely. If it is not safe to leave, they should shelter-in-place, the statement from the United States Embassy read.Also, there are reports about drone explosion in Rawalpindi near the Rawalpindi cricket Stadium, where Pakistan super League match is scheduled to be held later tonight.

# How Many Terrorists Eliminated?



The highly related Operation Sindoor which was exhibited by the Indian Army is one of the most discussed topics in recent times. Shortly after the completion of this mission, the central government held an all party meeting in Delhi today to discuss the facts and future course of action.While interacting with the parties on this matter, the national defence minister, Rajnath Singh gave an interesting statistical update on the number of terrorists who were eliminated through this operation.The communication from Rajnath Singh stated that over hundred terrorists have been eliminated through this Operation Sindoor. This is one of the biggest antiterrorism activities carried out by the Indian Army in recent years.During the Press Briefing on Operation SINDOOR on 07 May 2025, India had called its response as focused, measured and non-escalatory. It was specifically mentioned that Pakistani military establishments had not been targeted. It was also reiterated that any attack on military targets in India will invite a suitable response.On the night of 07-08 May 2025, Pakistan attempted to engage a number of military targets in North ern and Western India including Awantipura, Srinagar, Jam mu, Pathankot, Amritsar, Kapurthala, Jalandhar, Ludhiana, Adampur, Bhatinda, Chandigarh, Nal, Phalodi, Uttarla1, and Bhuj, using drones and missiles.These were neutralised by the Integrated Counter UAS Grid and Air Defence systems. The debris of these attacks is now being recovered from a number of locations that prove the Pakistani attacks.Today morning Indian Armed Forces targeted Air Defence Radars and systems at a number of locations in Pakistan. Indian response has been in the same domain with same intensity as Pakistan.It has been reliably learnt that an Air Defence system at Lahore has been neutralised.

# Air Travellers In India: Here's A Crucial Message!

It is already known that the prevailing situation between India and Pakistan has reached its volatile, best with several military advancements being registered on both sides. There are several reports about the Indian Army, taking substantial charge of the situation and creating an assertive atmosphere in Pakistan.While the situation continues to become volatile and complex, the Indian air services have issued a statutory message to air travellers in the country and here is a look into the same.Bureau of Civil Aviation Security (BCAS) instructed all airlines and airports across the country to enhance security measures. All passengers at all airports will undergo Secondary Ladder Point Check (SLPC). Visitor entry to terminal buildings has been banned. Air Marshal will be deployed accordingly.In this context, Air India tweeted "In view of an order by the Bureau of Civil Aviation Security on enhanced measures at airports, passengers across India are advised to arrive at their respective airports at least three hours prior to scheduled departure to ensure smooth check-in and boarding. Check-in closes 75 mins before departure."The leading air travel company in the country. Indigo has stated that "In these extraordinary times, heightened security measures are taken up across all airports. We request you to allow



some extra time for your journey to accommodate security checks and formalities. We appreciate your understanding and cooperation."Indian air travel services are advising the travellers to report to airport to their actual flight timings in order to comply with the security checks and related activities.

# India Defence Asks Media Not To Disclose Army Movements!



It is already known that the Indian Army is indulging in a heated defence operation against Pakistan for their infamous attack on Pahalgam recently. The Indian Army is enforcing a round of area attack attacks in Pakistan with strategic strikes on the defence and terrorism activities.The situation is very volatile and intense for the time being and the ministry of defence has now issued a new message to the Indian media system regarding the army movement and related activities.All media channels, digital platforms and individuals are advised to refrain from live coverage or real-time reporting of defence operations and movement of security forces. Disclosure of such sensitive or source-based information may jeopardize operational effectiveness and endanger lives.Past incidents like the #KargilWar, 26/11 attacks, and the #Kandahar hijacking underscore the risks of premature reporting. As per clause 6(1)(p) of the Cable Television Networks (Amendment) Rules, 2021, only periodic briefings by designated officials are permitted during anti-terror operations.All stakeholders are urged to exercise vigilance, sensitivity, and responsibility in coverage, upholding the highest standards in the service of the nation, the statement from the Ministry of Defence affirmatively stated. Hemsworth, the Indian media has been advised not to televise or publicise the strategic locations and movements of the Indian Army at any level.


# IPL 2025 Suspended Indefinitely!

The prevailing situation between the borderland of India and Pakistan, and the strategic anti terrorism operation is being carried out by the Indian Army is setting a new global discourse. This is a crucial passage in the long-standing conflict between the two countries and things are starting to take a serious turn now.At this point in time, every public forum and event held in the country must be carefully scrutinised and monitored. On that note, the latest developments are suggesting that the ongoing season of IPL has also been postponed.The BCCI has communicated that the ongoing season of IPL has also been postponed indefinitely. This decision has been taken in view of the prevailing situation between



India and Pakistan.This is a very strategic and necessitated decision by the governing body as holding such mega public gathering events is not a logically feasible situation by any meter. Holding such massive public events in crowded atmospheres would make them an easy target for the opposition camps.We will get more clarity on whether the tournament would be carried out at a later point in time or if the table topping RCB would be declared the winner. This is a decision that would take a lot of scrutiny and resolute.








# బీసీసీఐ అత్యవసర సమావేశం.. విదేశీ ప్లేయర్స్ ఇంటికి పంపేందుకు చర్యలు..!




భారత్- పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో బీసీసీఐ కీలక సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2025 ను అర్ధంతరంగా రద్దు చేసే దిశగా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. విదేశీ ఆటగాళ్లను సురక్షితంగా వాళ్ల దేశాలకు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మరికొద్ది సేపట్లో అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం.ధర్మశాల వేదికగా గురువారం రాత్రి జరిగిన పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ .. ప్రారంభం అయిన కొద్ది సేపటికి స్టేడియంలో ఒక్కసారిగా ఫ్లడ్ లైట్స్ ఆగిపోయాయి. తొలుత ఫ్లడ్ లైట్స్ సమస్య అనుకున్నప్పటికీ బ్లాక్ అవుట్ నేపథ్యంలో ఒక్కసారిగా స్టేడియంలోని ప్రేక్షకులను తక్షణమే వెళ్లిపోవాలని అధికారులు ఆదేశించారు. దీంతో అందరూ స్టేడియం నుంచి బయటపడ్డారు. మ్యాచ్ ను రద్దు చేసి ఇరు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఐపీఎల్ 2025 ను మొత్తానికే రద్దు చేసే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు ఆపరేషన్ సింధూర్ రెండో రోజు కొనసాగుతోంది. భారత్.. పాకిస్థాన్ లోని లాహెూర్, సియోల్ కోట్, పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ నగరాలపై అటాక్ ప్రారంభించింది. అక్కడి పాకిస్థాన్ క్షిపణులు, డ్రోన్లను ధ్వంసం చేస్తోంది. మరోవైపు పాకిస్థాన్?జమ్మూపై హమాస్ తరహా డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. అయితే భారత వాయు సేన పాక్ ప్రయోగించిన దాదాపు 8 క్షిపణులు, డ్రోన్?లను కూల్చేసింది.ఇక భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్న వేళ అనేక రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. సరిహద్దు జిల్లాల్లో ఇప్పటికే విద్యుత్ సరఫరా నిలిపివేశారు. పాఠశాలలు మూసివేశారు. పోలీసు సిబ్బంది, ఇతర అధికారుల సెలవులను రద్దు చేశారు. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ తో సహా పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఢిల్లీ, గుజరాత్, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాలు చర్యలు చేపడుతున్నాయి.

# భయపడాల్సింది మనం కాదు.. ధర్మశాల స్టేడియంలో అభిమాని స్పందన వైరల్



భారత్, పాక్ దేశాల మధ్య యుద్ధం లాంటి పరిస్థితుల కారణంగా గురువారం రాత్రి ధర్మశాలలో పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్ల మధ్య మ్యాచ్ రద్దు చేయబడింది. ఆ సమయంలో ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ స్టేడియానికి వచ్చి ధర్మశాల స్టేడియం నుంచి ప్రేక్షకులందరూ వెళ్లిపోవాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో ధర్మశాల స్టేడియం నుంచి బయలుదేరుతున్నప్పుడు ఒక అభిమాని స్పందించిన తీరు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.నిజానికి గురవారం రాత్రి పాకిస్థాన్ జమ్మూతో సహా అనేక నగరాలపై కాల్పులు జరిపింది. దీని కారణంగానే ధర్మశాలలో జరుగుతున్న మ్యాచ్ ను రద్దు చేశారు. ధర్మశాల స్టేడియం ఒక్కసారిగా చీకటిగా మారింది. ఆటగాళ్లు, ప్రేక్షకులందరినీ అక్కడి నుంచి తరలించారు. ఈ సమయంలో ఓ వ్యక్తి మాట్లాడుతూ.. “మనం దేనికి భయబడుతున్నాం. మనం మన సొంత దేశంలో ఉన్నాం. భయపడాల్సింది మనం కాదు.. పాకిస్థాన్ భయపడాలి.. భారత్ మాతా కీ జై” అంటూ అభిమాని నినాదం చేశాడు.భారత్‌లోని అనేక నగరాలపై పాకిస్థాన్ దాడుల తర్వాత ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ధర్మశాల స్టేడియంలో జరుగుతున్న మ్యాచ్‌ను ఆపి ప్రేక్షకులందరూ మైదానం నుంచి ఖాళీ చేయాలని విజ్ఞప్తి చేయడం కనిపించింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రేక్షకులందరినీ కూడా మైదానం నుంచి సురక్షితంగా తరలించారు.బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు తెలిసింది. దీని ద్వారా ఆటగాళ్లను ఒక ప్రదేశం నుంచి మరొక ప్రాంతాని సురక్షితంగా తీసుకెళ్తారు. ఇదిలా ఉండగా.. ఐపీఎల్ 2025లో మిగిలిన మ్యాచ్ జరుగుతాయా లేదా వాయిదా పడనున్నాయా అనే విషయంపై ఇవాళ కీలక నిర్ణయం తీసుకోనున్నారు.

# ‘సింగిల్’ మూవీ రివ్యూ

**నటీనటులు: శ్రీ విష్ణు-కేతిక శర్మ-ఇవానా-వెన్నెల కిషోర్ రాజేంద్ర ప్రసాద్ - వీటీవీ గణేష్ తదితరులు**
**సంగీతం: విశాల్ చంద్రశేఖర్**
**ఛాయాగ్రహణం: వేల్ రాజ్**
**మాటలు: భాను-నందు**
**నిర్మాతలు: విద్య కొప్పినీడి-భాను ప్రతాప-రియాజ్ చౌదరి**
**కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వం: కార్తీక్ రాజు**



**యువతకు మెచ్చే కామెడీ ఎంటర్టైనర్లతో ఆ వర్గంలో మంచి ఫాలోయింగ్ సంపాదించిన యువ నటుడు.. శ్రీ విష్ణు. అతను హీరోగా ‘నిను వీడని నీడను నేనే’ ఫేమ్ కార్తీక్ రాజు రూపొందించిన సినిమా.. సింగిల్. గీతా ఆర్ట్స్ సమర్పణలో తెరకెక్కిన ఈ చిత్రం మంచి అంచనాల మధ్య ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఆ అంచనాలను ‘సింగిల్’ ఏమేర అందుకుందో తెలుసుకుందాం పదండి.**

**కథ:** విజయ్ (శ్రీ విష్ణు) ఒక బ్యాంకు ఉద్యోగి. వయసు మీద పడుతున్నా తన జీవితంలోకి అమ్మాయి రావట్లేదని.. ఎన్నాళ్లిలా సింగిల్ గా ఉండాలని ఫీలవుతుంటాడు. ఆ సమయంలోనే అతడి జీవితంలోకి ఒకేసారి ఇద్దరు అమ్మాయిలు వస్తారు. అందులో ఒకరు విజయ్ ప్రేమించిన పూర్వ (కేతిక శర్మ).. మరొకరు విజయ్ ని ప్రేమించిన హరిణి (ఇవానా). ఓవైపు పూర్వను మెప్పించడానికి గట్టిగా ప్రయత్నిస్తూ.. ఇంకోవైపు హరిణిని వదిలించుకోవడానికి కూడా అంతే కష్టపడుతుంటడు విజయ్. మరి పూర్వ తనను ప్రేమించేలా విజయ్ చేసుకోగలిగాడా.. లేక హరిణికే అతను లొంగిపోయాడా.. ఈ ఇద్దరమ్మాయిలతో తన ప్రేమాయణం చివరికి ఎలాంటి మలుపు తిరిగింది.. ఈ ప్రశ్నలకు తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:** జాతిరత్నాలు.. మ్యాడ్.. ప్రేమలు.. ఆయ్.. గత కొన్నేళ్లలో తెలుగు యువతను బాగా ఆకట్టుకున్న కామెడీ ఎంటర్టైనర్లు. వీటన్నింట్లో కామన్ గా కొన్ని విషయాలు కొన్ని కనిపిస్తాయి. వీటిలో చెప్పుకోవడానికి బలమైన కథంటూ ఏమీ ఉండదు. పెద్దగా సీరియస్ క్యారెక్టర్లు కూడా కనిపించవు. ఎమోషన్లని.. యాక్షన్ అని వేరే రసాలేమీ వాటిలో పులిమే ప్రయత్నం చేయలేదు. పాత్రలన్నీ నాన్ సీరియస్ గా కనిపిస్తాయి. ఫన్నీ సిచువేషన్లు క్రియేట్ చేయడం.. క్యారెక్టర్ల మధ్య జాలీగా అనిపించే కాన్వర్జేషన్లతో సన్నివేశాలను నడిపించడం.. ఎక్కువగా డైలాగుల మీదే ఫన్ జనరేట్ చేయడానికి ప్రయత్నించడం.. ఏ దశలోనూ కథను సీరియస్ గా మార్చకపోవడం ద్వారా ప్రేక్షకుల ముఖాల్లో చిరు నవ్వు చెదరనీయకపోవడం.. ఇదే టెంప్లేట్లో ఉంటాయి ఈ సినిమాలు. ‘సింగిల్’ సైతం ఈ ట్రెండును అనుసరించిన సినిమానే. రెండు గంటల పైగా నిడివి ఉన్న సినిమాలో కొన్ని నిమిషాలకు మించి సీరియస్ గా అనిపించని సినిమా ఇది. తొలి సన్నివేశం నుంచి చివరి సీన్ వరకు నవ్వించడమే ధ్యేయంగా సాగిన ఈ చిత్రంలో.. కామెడీ పంచులు బ్రహ్మాండంగా పేలాయి. ఓవైపు శ్రీ విష్ణు.. ఇంకోవైపు వెన్నెల కిషోర్ కలిసి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తారు. కథాకథనాలు సాధారణంగా అనిపించినా.. ఈ ఇద్దరి కామెడీ టైమింగ్ వల్ల.. ట్రెండీ డైలాగుల వల్ల ‘సింగిల్’ యువత మెచ్చే మాంచి టైంపాస్ ఎంటర్టైనర్ గా తయారైంది. సోషల్ మీడియాతో బాగా మింగిల్ అయిపోయిన ఈ తరం యువతను ఆకట్టుకోవాలంటే కథ గురించి పెద్దగా ఆలోచించాల్సిన పని లేదు. మీమ్ లాంగ్వేజ్ తో కామెడీ పంచులు రాసుకుని.. టైమింగ్ బాగున్న ఆర్టిస్టులతో ఆ డైలాగులను సరిగ్గా డెలివర్ చేయిస్తే చాలు.. యూత్ బాగా కనెక్ట్ అయిపోతారు. ‘సింగిల్’ టీం అదే చేసింది. ఇంతకుముందు తెలుగులో ‘నిను వీడని నీడను నేనే’ లాంటి సూపర్ నేచురల్ థ్రిల్లర్ తీసిన తమిళ దర్శకుడు కార్తీక్ రాజు.. ఈసారి తెలుగులో నడుస్తున్న ట్రెండును బాగా పట్టుకున్నాడు. యూత్ రిలేట్ అయ్యే క్యారెక్టర్లను రాసుకుని.. ఫన్నీ సిచువేషన్లు క్రియేట్ చేసుకున్నాడు. వాటికి సరైన ఆర్టిస్టును ఎంచుకున్నాడు. ఇక ‘సామజవరగమన’తో ఈ ట్రెండుకు తగ్గ కామెడీ రైటర్లుగా పేరు తెచ్చుకున్న భాను-నందు మరోసారి తమ పెన్ పవర్ చూపించారు. సోషల్ మీడియా మీమ్స్ ను కాచి వడబోసేసినట్లుగా వాళ్లు రాసిన డైలాగులే సినిమాకు మేజర్ హైలైట్. కామెడీ పండించడంలో.. డైలాగులు పలకడంలో తనకంటూ ఒక సెపరేట్ స్టైల్ క్రియేట్ చేసుకున్న భాను-నందు డైలాగులను పట్టుకుని చెలరేగిపోయాడు. ఇక కామెడీలో చిన్న హింట్ ఇస్తే చాలు అల్లుకుపోయే వెన్నెల కిషోర్ కు హీరోతో సమానమైన స్క్రీన్ టైం ఉన్న పాత్ర.. ఫన్నీ సిచువేషన్లు కుదరడంతో నవ్వులకు లోటే లేకపోయింది. సోషల్ మీడియాలో మీమ్స్-జోక్స్ ను ఇష్టపడేవాళ్లయితే.. ఇందులో పంచులను భలేగా ఎంజాయ్ చేస్తారు. ఒకటి పట్టుకునేలోపే ఇంకోటి వచ్చి పడే పంచుల వర్షంలో తడిసి ముద్దయిపోతారు.

‘సింగిల్’ ట్రైలర్ చూస్తేనే.. చాలామంది హీరోలను.. పాపులర్ సినిమాల్లోని డైలాగులను అనుకరించడం.. అలాగే రియల్ లైఫ్ క్యారెక్టర్లను పేరడీ చేయడంపై ఒక అంచనా వస్తుంది. ఆ అంచనాలను మించి పంచులుంటాయి సినిమాలో. మహేష్ బాబు ‘బ్యాంక్ అంటే టెంపుల్’ సినిమా డైలాగ్ నుంచి మంచు మనోజ్ రియల్ ‘పంది పిర్రలోడా’ డైలాగ్ వరకు.. ‘కర్రీ అండ్ సైనైడ్’లో జాలీ జోసెఫ్ వండిన శనగల కూర నుంచి కుమారి ఆంటీ కస్టమర్లకు పెట్టే లివర్ల వరకు.. ‘మీమ్’ డైలాగులు ఇందులో కోకొల్లలు. చివరికి తన కల్ట్ ఫ్యాన్స్ తన సినిమాలను థియేటర్లలో కాకుండా ఓటీటీలో మాత్రమే చూస్తారంటూ స్వయంగా తన మీద తనే పంచ్ కూడా వేసుకున్నాడు శ్రీ విష్ణు. వెన్నెల కిషోర్ తో కలిసి అతను చేసిన అల్లరే సినిమాను జాలీగా ముందుకు నడిపిస్తుంది. ముఖ్యంగా ఒక సీన్లో లుంగీతో వెన్నెల కిషోర్ చేసిన కామెడీకి కడుపు చెక్కలవ్వాల్సిందే. ఇలా ప్రేక్షకులను గట్టిగా నవ్వించే ఎపిసోడ్లు సినిమాలు ఇంకో మూణ్నాలుగున్నాయి. హీరోయిన్లు ఇద్దరితో హీరో రొమాంటిక్ ట్రాక్స్ సాధారణంగా.. కొంచెం సిల్లీగా కూడా అనిపించినా.. కామెడీ వల్ల దాని మీదికి ఎక్కువ దృష్టి పోదు. ఇవానా పాత్రను చాలా వరకు నార్మల్ గా చూపించి.. ఉన్నట్లుండి దాన్ని సీరియస్ గా మార్చి సినిమాకు కొంచెం ఎమోషనల్ టచ్ ఇవ్వాలని దర్శకుడు ప్రయత్నించాడు. ఈ ట్రాక్ అంతా సినిమాలో నాన్ సింక్ అనిపిస్తుంది. ఈ ఒక్క ఎపిసోడ్లో ప్రేక్షకులు ‘సింగిల్’తో డిస్కనెక్ట్ అయిపోతారు. మళ్లీ క్లైమాక్సుని పాత స్టయిల్లో ఫన్నీగా నడిపించేశాడు దర్శకుడు. ముగింపులో ఏదైనా బలమైన సన్నివేశం ఉంటుందని అనుకుంటే.. అలాంటిదేమీ లేకుండా సాధారణంగానే ముగించాడు దర్శకుడు. దీని వల్ల క్లైమాక్స్ మరీ తేలికైపోయిన భావన కలుగుతుంది. చివర్లో సింగిల్-2కు లీడ్ ఇచ్చింది టీం. ఐతే ‘సింగిల్’ బాగానే టైంపాస్ చేయించినప్పటికీ.. ఇంతకుమించి ఈ కథ నుంచి పిండడానికి ఏముంది అనే ఫీలింగ్ కలుగుతుంది. కథాకథనాల సంగతి వదిలేసి.. సోషల్ మీడియా ట్రెండుకు తగ్గ కామెడీ పంచులతో నవ్వుకోవాలనుకుంటే.. రెండు గంటలు టైంపాస్ చేయాలనుకుంటే ‘సింగిల్’ మంచి ఛాయిసే.

**నటీనటులు**: కెరీర్లో ఒక దశ వరకు మూడీ క్యారెక్టర్లకు పేరు పడ్డాడు కానీ.. ఇప్పుడు మాత్రం శ్రీ విష్ణును చూసే కోణమే మారిపోయింది. తెరపై శ్రీ విష్ణును చూడగానే యువ ప్రేక్షకుల ముఖాల్లోకి చిరు నవ్వు వస్తోంది. ఒక టిపికల్ డైలాగ్ డెలివరీతో.. కామెడీ టైమింగ్ తో ప్రేక్షకులను భలేగా నవ్విస్తున్నాడు విష్ణు. సామజవరగమన.. స్వాగ్ తర్వాత ఈ సినిమాలో శ్రీ విష్ణు బాగా నచ్చేస్తాడు. నాన్ స్టాప్ కామెడీతో అతను ఆకట్టుకున్నాడు. తన లుక్స్ కంటే కామెడీకి ఫ్యాన్స్ ఉన్నారంటూ అతను సినిమాలో చెప్పిన డైలాగ్ వాస్తవమే. శ్రీ విష్ణు బాడీ లాంగ్వేజ్ కు సరిపోయే పాత్రనే ఇచ్చాడు దర్శకుడు. ఇక వెన్నెల కిషోర్ గురించి చెప్పేదేముంది? మళ్లీ తన టాలెంటుకు తగ్గ పాత్రలు ఇస్తున్నారు దర్శకులు. ఎప్పుడూ చేసే ‘హీరో వల్ల నానా అవస్థలు పడే ఫ్రెండు’ క్యారెక్టరే అయినా.. కామెడీ సిచువేషన్లు బాగా కుదరడంతో అతను చెలరేగిపోయాడు. తన కోసమే చూడాల్సిన సీన్లున్నాయి ‘సింగిల్’లో. హీరోయిన్లు కేతిక శర్మ-ఇవానా ఇద్దరూ పాత్రలకు సరిపోయారు. వాళ్ల పెర్ఫామెన్స్ ఓకే. రాజేంద్ర ప్రసాద్ కొన్ని నిమిషాలు కనిపించే సీరియస్ పాత్ర చేశాడు. దాని ఇంపాక్ట్ పెద్దగా లేకపోయింది. వీటీవీ గణేష్ తన మార్కు కామెడీతో ఆకట్టుకున్నాడు. మిగతా ఆర్టిస్టులు మామూలే.

**సాంకేతిక వర్గం:** విశాల్ చంద్రశేఖర్ పాటలు ఓ మోస్తరుగా అనిపిస్తాయి. ‘సింగిల్’ పాటలకు ప్రాధాన్యమున్న సినిమా కాదు కానీ.. ఉన్న వాటిలో మళ్లీ వినాలనిపించేవేవీ లేవు. విశాల్ నేపథ్య సంగీతం సినిమా నడతకు తగ్గట్లుగా హుషారుగా సాగింది. వేల్ రాజ్ ఛాయాగ్రహణం బాగుంది. విజువల్స్ ఆకట్టుకుంటాయి. నిర్మాణ విలువలు సినిమాకు అవసరమైన మేర ఉన్నాయి. భాను-నందు డైలాగులు సినిమాకు పెద్ద అసెట్. ఇక దర్శకుడు కార్తీక్ రాజుకు.. ప్రస్తుతం తెలుగులో నడుస్తున్న కామెడీ సినిమాల ట్రెండును బాగానే అర్థం చేసుకుని సింపుల్ కథ రాసుకున్నాడు. శ్రీ విష్ణు-వెన్నెల కిషోర్ లకు తగ్గ క్యారెక్టర్లు రాసి.. కామెడీ ప్రధానంగా సినిమాను బాగానే నడిపించాడు. కథ సాధారణంగా అనిపించినా.. బోర్ కొట్టని అతడి కథనంతో మార్కులు కొట్టేశాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM